



www.aksharamtelugudaily.com

సుఫల

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శుక్రవారం 16 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 56 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


## 19న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం?



# పుష్కర స్నానంతో మహా పుణ్యం



### సీఎం రేవంత్ రెడ్డి

**రూ.200 కోట్లతో కాళేశ్వరం పర్యాటక క్షేత్రంగా అభివృద్ధి**

**ప్రకృతి ఆశీర్వాదంగా గోదావరి నది**

**గోదావరి పుష్కరాల వరకు మాస్టర్ ప్లాన్ అమలు చేస్తా..**

భూపాలపల్లి(అక్షరం న్యూస్):
పుష్కరాల లో పుణ్య స్నానం చేస్తే పుణ్యం లభిస్తుందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు (గురువారం) సరస్వతి పుష్కరాలకు 4.12 నిమిషాలకు కాళేశ్వరం విచ్చేసిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన టెంట్ సిటీని పరిశీలించారు.
జ్ఞాన సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాటు చేరిన 17 అడుగుల ఏక శిలా సరస్వతి మాతా విగ్రహాన్ని ఆవిష్కరించి సరస్వతి ఘాట్ ను ప్రజలకు అంకితం చేశారు. అనంతరం అంతర్వాహిని సరస్వతి నదిలో పుష్కర స్నానం ఆచరించి కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని, శుభానందదేవిని, ప్రౌడ సరస్వతి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

అనతరం సరస్వతి ఘాట్ లో పుష్కరాలపై భక్తులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నా హయంలో ఇలాంటి గొప్ప కార్యక్రమం నిర్వహించడం నా అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు.
రాష్ట్రంలో అయినా, దేశంలో అయిన నదులను పూజించడం మన సంస్కృతి, సంప్రదాయమని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలని కోరడం జరిగిందని, మంథని నియోజకవర్గానికి పెద్ద చరిత్ర ఉన్నదని తెలిపారు. దేశ ఆర్థికాభివృద్ధికి ఆద్యుడు పివి నరసింహారావు మంథిని వాసి అన్నారు.
ప్రపంచంలో మన దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కృషి చేసిన పీవీ నరసింహారావు మంథని బిడ్డ, తదుపరి శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించారని అన్నారు. శ్రీపాద రావు సభను ఎంతో హుందాగా నడిపించారని తెలిపారు. రాష్ట్రంలో లక్షల కోట్లు విదేశీ, స్వదేశీ పెట్టు బడులను పెట్టించడం, ప్రైవేట్ రంగంలో వేల కోట్ల పెట్టు బడులను తేవడం రాష్ట్రం అభివృద్ధిలో శ్రీధర్ బాబు కృషి చాలా గొప్పదని అన్నారు.
మంథని నియోజక వర్గ అభివృద్ధికి.నిరంతరం కష్ట పడే శ్రీధర్ బాబును ప్రజలే కాపాడు కోవాలన్నారు. ఆయన సేవలు రాష్ట్రం యావత్తు అవసరమని, ఆయన నియోజకవర్గ

## రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు

# విధించడమా?

రాజ్యాంగంలోనే అటువంటి నిబంధన లేనప్పుడు తీర్పు ఎలా ఇస్తారు?.. అది ఎలా చెల్లుబాటు?


200, 201 అధికరణాల కింద గవర్నర్, రాష్ట్రపతికి బిల్లుల ఆమోదం విషయంలో అధికారాలుంటాయి

కాలపరిమితిపై రాజ్యాంగం గడువు విధించలేదు

అలాంటప్పుడు సుప్రీంకోర్టు ఎలా విధిస్తుంది?

14 ప్రశ్నలు సంధించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

ఆర్టికల్ 143(1) కింద సుప్రీంకోర్టును వివరణ కోరిన రాష్ట్రపతి



# కశ్మీర్‌లో మరో ఎన్‌కౌంటర్.

పెహల్గామ్ దాడి తర్వాత జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవేట ముమ్మరంగా కొనసాగుతోంది. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తీవ్రవాదులు దాక్కున్నట్టు సమాచారం అందుకున్న భారత సైన్యం పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో పలు ఎన్‌కౌంటర్లు కూడా జరుగుతున్నాయి. గురువారం ఉదయం అవంతిపొరాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు తీవ్రవాదులు సైన్యం చేతిలో హతమయ్యారు. సైన్యం డ్రోన్ల ద్వారా తీవ్రవాదులను గాలిస్తోంది.
తాజా ఎన్‌కౌంటర్‌కు ముందు డ్రోన్ ద్వారా చిత్రీకరించిన ఓ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఆ వీడియోలో ఓ షెడ్‌లోని కాంక్రీట్ పిల్లర్ వెనుక దాక్కున్న తీవ్రవాది కనబడుతున్నాడు. అతడి చేతిలో రైఫిల్ ఉంది. దక్షిణ కశ్మీర్‌లోని పుల్వామాలో ఉన్న అవంతిపొరాలోని ఓ ఇంట్లో దాక్కున్న ముగ్గురినీ గురువారం ఉదయం సైన్యం, జమ్ము, కశ్మీర్ పోలీస్ జాయింట్ ఆపరేషన్ ద్వారా హతమార్చారు.



# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

## జాబ్ క్యాలండర్ విడుదల చేసిన యుపిఎస్సీ

న్యూ ఢిల్లీ : ప్రభుత్వ ఉద్యోగాల కోసం చూస్తున్న వారికి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గురువారం గుడ్ న్యూస్ తెలిపింది. ఈ క్రమంలో 2026కు సంబంధించి నియామక పరీక్షల క్యాలెండర్‌ను విడుదల చేసింది. దీని ప్రకారం, సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష 2026 నోటిఫికేషన్ జనవరి 14, 2026న విడుదల కానుంది. ఫిబ్రవరి 3 వరకు అప్లై చేసుకోవచ్చు. సిఎస్సీ ప్రిలిమ్స్ పరీక్ష మే 24న జరుగుతుంది. మెయిన్స్ పరీక్ష ఆగస్టు 21, 2026న జరగనుంది. ఎన్డీఎ 1, సిడిఎస్ 1 రిక్రూట్‌మెంట్ 2026 నోటిఫికేషన్ డిసెంబర్ 10, 2025న విడుదల కానుంది. ఈ రెండింటికీ రాత పరీక్ష ఏప్రిల్ 12, 2026న జరుగుతుంది.




## వడదెబ్బతో నలుగురి

# మృత్యువాత

### మృతుల్లో ముగ్గురు ఖమ్మం జిల్లా వారే..



## భూ వివాదాలకు పరిష్కారం కోసం

# లైసెన్స్‌డ్ సర్వేయర్లు

### మంత్రి పొంగులేటి

హైదరాబాద్ : రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేలా భూ లావాదేవీలను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఇందుకు సంబంధించి కర్ణాటక రాష్ట్రంలో విజయవంతమైన లైసెన్స్‌డ్ సర్వేయర్ విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఐదు వేల మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లను తీసుకోబోతున్నామని తెలిపారు. ఇందుకోసం ఈనెల 17వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారిని ఎంపిక చేసి తెలంగాణ సర్వే శిక్షణా అకాడమీలో శిక్షణ ఇస్తామన్నారు.

కర్ణాటక రాష్ట్రంలో అమలు అవుతున్న లైసెన్స్‌డ్ సర్వే విధానంపై ఇటీవల సర్వే విభాగానికి సంబంధించిన ఇద్దరు



# రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించడమా?

న్యూఢిల్లీ, మే 15: రాష్ట్రాల బిల్లులు ఆమోదించే విషయంలో గవర్నర్, రాష్ట్రపతికి గడువు విధిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రశ్నించారు. శాసనసభలు ఆమోదించిన బిల్లులకు గవర్నర్లు ఆమోదం తెలపకుండా కాలయాపన చేయడం, రాష్ట్రపతి పరిశీలనలో ఉన్నవీ తీవ్ర జాప్యానికి గురికావడంపై సుప్రీంకోర్టు గత నెల 8న సంచలన తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. ఇలాంటి అంశాలపై 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలంటూ గవర్నర్‌తో పాటు రాష్ట్రపతికీ గడువు విధించింది. ఈ తీర్పును రాష్ట్రపతి ప్రశ్నించారు. రాజ్యాంగంలో అలాంటి నిబంధనేదీ లేనప్పుడు.. సుప్రీంకోర్టు తీర్పు ఎలా ఇచ్చిందని? అది ఎలా చెల్లుబాటు అవుతుందని ముర్ము అడిగారు. రాజ్యాంగంలోని 143(1) అధికరణం ప్రకారం తనకున్న ప్రత్యేక అధికారాలను ఉపయోగించుకొన్న రాష్ట్రపతి ముర్ము.. ఈ మేరకు సుప్రీంకోర్టును వివరణ కోరారు. రాజ్యాంగంలోని 200 అధికరణం కింద బిల్లులకు ఆమోదం తెలపడం, నిలిపి ఉంచడం, రాష్ట్రపతి పరిశీలనకు పంపే ప్రక్రియలో గవర్నర్లకు కొన్ని అధికారాలు ఉంటాయి. అదేసమయంలో ఈ ప్రక్రియకు గడువు కూడా ఏమీ లేదు. అలాగే 201 అధికరణం ప్రకారం రాష్ట్రపతికి కూడా అధికారాలు ఉంటాయి. ఆ అధికరణంలో కూడా గడువు విధించలేదు. ఈ నేపథ్యంలోనే బిల్లుల ఆమోదానికి గవర్నర్, రాష్ట్రపతికి సుప్రీంకోర్టు గడువు విధించడంపై ముర్ము 14 ప్రశ్నలు సంధించారు. ఈ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరారు. ఈ అంశంపై స్పందించేందుకు సుప్రీంకోర్టు నూతన సీజేగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ బీఆర్ గవాయ్ త్వరలోనే రాజ్యాంగ ధర్మాసనం ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం.

రాష్ట్రపతి సుప్రీంకోర్టును అడిగిన ప్రశ్నలివే..

1. గవర్నర్ వద్దకు బిల్లులు వచ్చినప్పుడు ఆర్టికల్ 200 కింద ఆయనకు ఉండే రాజ్యాంగపరమైన అవకాశాలు ఏంటి?

2. ఆ అవకాశాల విషయంలో మంత్రివర్గం సలహాలకు గవర్నర్ కట్టుబడి ఉండాలా?

3. ఆర్టికల్ 200 కింద గవర్నర్ విచక్షణ మేరకు తీసుకునే నిర్ణయంపై న్యాయ సమీక్ష చేయొచ్చా?

4. ఆర్టికల్ 200 కింద గవర్నర్ తీసుకునే నిర్ణయాలపై న్యాయ పరిశీలన చేయకుండా ఆర్టికల్ 361 ప్రకారం పూర్తిగా నిషేధించవచ్చా?

5. ఆర్టికల్ 200 ప్రకారం గవర్నర్లకు అధికారాలు ఉండగా.. రాజ్యాంగపరంగా ఎలాంటి గడువూ విధించకపోయినా.. బిల్లుల ఆమోద ప్రక్రియలో వారికి కోర్టులు గడువులు విధించవచ్చా? ఏ ప్రక్రియను అనుసరించాలనే విషయాన్ని సూచించవచ్చా?

6. ఆర్టికల్ 201 కింద రాష్ట్రపతి విచక్షణాధికారాలపై న్యాయ సమీక్ష చేయొచ్చా?

7. రాష్ట్రపతికి కోర్టులు గడువు విధించవచ్చా? ఆర్టికల్ 201 ప్రకారం విచక్షణాధికారాల వినియోగానికి సంబంధించిన ప్రక్రియను సూచించవచ్చా?

8. గవర్నర్ రిజర్వ్ చేసిన బిల్లులపై నిర్ణయం తీసుకునే విషయంలో రాష్ట్రపతి తప్పనిసరిగా ఆర్టికల్ 143 ప్రకారం సుప్రీంకోర్టు అభిప్రాయాన్ని తీసుకోవాలా?

9. అధికారికంగా చట్టం అమల్లోకి రాకముందు.. ఆర్టికల్ 200, 201 కింద గవర్నర్, రాష్ట్రపతి తీసుకునే నిర్ణయాలు న్యాయబద్ధమేనా?

10. ఆర్టికల్ 142 ద్వారా రాష్ట్రపతి లేదా గవర్నర్‌కు సంక్రమించిన రాజ్యాంగపరమైన అధికారాలను మార్చడం లేదా నిరాకరించడం న్యాయ వ్యవస్థకు సాధ్యమా?

11. ఆర్టికల్ 200 కింద గవర్నర్ ఆమోదం లేకుండానే రాష్ట్రంలో చట్టం అమల్లోకి వస్తుందా?

12. రాజ్యాంగ వివరణకు సంబంధించిన అంశాలున్న కేసుల్లో తీర్పులు ఇచ్చే ముందు ఆర్టికల్ 145(3) కింద కనీసం ఐదుగురు సభ్యులున్న విస్తృత ధర్మాసనానికి సిఫారసు చేయాల్సిన బాధ్యత సుప్రీం ధర్మాసనానికి ఉండదా?

13. ఆర్టికల్ 142 కింద విధానపరమైన అంశాల్లో చట్టపరమైన, రాజ్యాంగపరమైన నిబంధనలకు విరుద్ధంగా ఆదేశాలు ఇచ్చే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా?

14. కేంద్రం, రాష్ట్రాల మధ్య వివాదాలు తలెత్తినప్పుడు ఆర్టికల్ 131 పరిధిలో కాకుండా, వాటిని పరిష్కరించే అధికారాన్ని రాజ్యాంగం సుప్రీంకోర్టుకు కల్పించిందా?

సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ఇదే..

తమిళనాడు శాసనసభ ఆమోదించిన 10 బిల్లులను ఆ రాష్ట్ర గవర్నర్ ఆర్.ఎన్.రవి ఆమోదించకుండా తన వద్దే ఉంచుకోవడం సరికాదని ఈ ఏడాది ఏప్రిల్‌లో సుప్రీంకోర్టు స్పష్టంచేసింది. దీనికి సంబంధించి 415 పేజీల తీర్పు వెలువరించింది. రాష్ట్రాలు పంపే బిల్లులను రాష్ట్రపతి/గవర్నర్ గరిష్ఠంగా మూడు నెలల్లోగా ఆమోదించడమో, తిప్పి పంపించడమో చేయాలని నిర్దేశించింది. బిల్లులను వెనక్కి పంపితే అందుకు గల కారణాలనూ తెలపాలని స్పష్టం చేసింది. ఈ తీర్పు తర్వాత కూడా గవర్నర్లు బిల్లులపై జాప్యం చేస్తుంటే సర్వోన్నత న్యాయస్థానాన్ని నేరుగా ఆశ్రయించవచ్చని, గవర్నర్ల నిష్క్రియాపరత్వం న్యాయసమీక్ష పరిధిలోకి వస్తుందని తేల్చిచెప్పింది. రాజ్యాంగంలోని 142వ అధికరణం ద్వారా అటువంటి సంపూర్ణ అధికారం సుప్రీంకోర్టుకు ఉందని తెలిపింది.

# నిరుద్యోగులకు గుడ్ న్యూస్

ఇతర ముఖ్యమైన నియామక పరీక్షలు, వాటి తేదీలు

కంబైన్డ్ జియో-సైంటిస్ట్ (ప్రిలిమినరీ) 2026 పరీక్ష నోటిఫికేషన్ 03.09.2025న విడుదల చేయనున్నారు. దరఖాస్తులను 23.09.2025 వరకు అప్లై చేసుకోవచ్చు. పరీక్ష 08.02.2026న జరుగుతుంది.
ఇంజనీరింగ్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) 2026 నోటిఫికేషన్ 17.09.2025న విడుదల కానుంది. దీనికి 07.10.2025 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఎగ్జామ్ 08.02.2026న జరుగుతుంది.
%జదీ× (ఋ్రా) ౼ణజజు% నోటిఫికేషన్ 24.12.2025న రానుంది. మీరు 13.01.2026 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. పరీక్ష 28.02.2026న జరుగుతుంది.
%జ×ూఖీ ూజ(జుశజు) ౼ణజజు%-2026 నోటిఫికేషన్ 03.12.2025న వస్తుంది. దరఖాస్తులను 23.12.2025 వరకు అప్లై చేయవచ్చు. పరీక్ష 08.03.2026న జరుగుతుంది.
ఎన్డీఏ %చీ=ూ%. పరీక్ష (%×%), 2026 నోటిఫికేషన్ 10.12.2025న విడుదల చేస్తారు. మీరు దీని కోసం 30.12.2025 వరకు అప్లై చేసుకోవచ్చు. పరీక్ష 12.04.2026న జరుగుతుంది.

%ూూ%/స్టెనో (%+ణ-దీ/+ణ-×) ౼ణజజు% నోటిఫికేషన్ 16.09.2026న రానుంది. మీరు దీని కోసం 06.10.2026 వరకు అప్లై చేసుకోవచ్చు. పరీక్ష 12.12.2026న జరుగుతుంది.

%జణూ% 2026 నోటిఫికేషన్ 10.12.2025న విడుదల చేస్తారు. మీరు దీని కోసం 30.12.2025 వరకు అప్లై చేసుకోవచ్చు. ఎగ్జామ్ 12.04.2026న జరగనుంది.

సివిల్ సర్వీసెస్ (ప్రిలిమినరీ) 2026 నోటిఫికేషన్ 14.01.2026న విడుదల చేస్తారు. దరఖాస్తులను 03.02.2026 వరకు తీసుకుంటారు. పరీక్ష 24.05.2026న జరుగుతుంది.
2026 పరీక్షకు సంబంధించిన %×జుూ/×ూూ% నోటిఫికేషన్ 11.02.2026న రానుంది. దరఖాస్తులను 03.03.2026 వరకు అప్లై చేసుకోవచ్చు. ఎగ్జామ్ 19.06.2026న జరగనుంది.
ఇంజనీరింగ్ సర్వీసెస్ 2026 మెయిన్స్ ఎగ్జామ్ 21.06.2026న జరగనుంది.
సెంట్రల్ ఆర్మ్డ్ పోలీస్ ఫోర్సెస్ (అసిస్టెంట్ కమాండెంట్స్) 2026 నోటిఫికేషన్ 18.02.2026న విడుదల చేస్తారు. మీరు 10.03.2026 వరకు దీని కోసం అప్లై చేసుకోవచ్చు. పరీక్ష 19.07.2026న జరుగుతుంది.
కంబైన్డ్ మెడికల్ సర్వీసెస్ ఎగ్జామినేషన్ 2026 కోసం నోటిఫికేషన్ 11.03.2026న విడుదల అవుతుంది దరఖాస్తులను 31.03.2026 వరకు స్వీకరిస్తారు. పరీక్ష 02.08.2026న జరుగుతుంది.
సివిల్ సర్వీసెస్ (మెయిన్) 2026 పరీక్ష, 21.08.2026న జరగనుంది.
ఎన్డీఏ. %చీ=ూ%. పరీక్ష (%××%) 2026 నోటిఫికేషన్ 20.05.2026న విడుదల చేస్తారు. 09.06.2026 వరకు అప్లికేషన్లను స్వీకరిస్తారు. పరీక్ష 13.09.2026న జరుగుతుంది.
పరీక్ష (%××%) 2026 కోసం %జణూ% నోటిఫికేషన్ 20.05.2026న విడుదల అవుతుంది. 09.06.2026 వరకు అప్లై చేసుకోవచ్చు. పరీక్ష 13.09.2026న జరుగుతుంది.
ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్ 2026 మెయిన్స్ పరీక్ష, నవంబర్ 22, 2026న జరుగుతుంది

# భూ వివాదాలకు పరిష్కారం కోసం లైసెన్స్‌డ్ సర్వేయర్లు

ఉన్నతాధికారులు అధ్యయనం చేసి నివేదిక ఇవ్వడం జరిగిందని, ఆ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం లైసెన్స్‌డ్ సర్వేయర్ పథకం 1999 లో కర్ణాటక ల్యాండ్ రెవెన్యూ చట్టంలో చేసిన సవరణలతో ప్రారంభమై, 2005-06 నుంచి అమలులోకి వచ్చిందని, ఈపథకం ద్వారా భూముల రిజిస్ట్రేషన్‌కు ముందు మ్యూటేషన్ స్కెచ్ (%ూమీ%) తయారు చేయబడుతుందని, ప్రీ-రిజిస్ట్రేషన్ స్కెచ్‌తో కొనుగోలు చేయబోయే భూమి గురించి విస్తీర్ణం, టైటిల్ వంటి స్పష్టమైన భూసరిహద్దు వివరాలు ఉంటాయని అధికారులు మంత్రికి వివరించారు.

ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రంలో 6000 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్లు ,4000 మంది ప్రభుత్వ సర్వేయర్లు సేవలందిస్తున్నారని ఒక్కో లైసెన్స్‌డ్ సర్వేయర్ కు నెలకు సగటున 23 దరఖాస్తులు వస్తాయని, దీని ద్వారా అతనికి నెలకు 25 వేల నుండి 30 వేల ఆదాయం వస్తుందని తెలిపారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు నిర్వహించి, రిజిస్ట్రేషన్ కు ముందు స్కెచ్ తయారుచేసి పోర్టల్లో అప్ లోడ్ చేస్తారు. వీరి పనులను ప్రభుత్వ సర్వేయర్లు పరిశీలించి, సంబంధిత అధికారి (%ూణ, ౼డూ=%) ఆమోదిస్తారు. ఈ పథకం ద్వారా భూలావాదేవీలు మరింత సమర్థవంతంగా, శాస్త్రీయంగా సాగుతున్నాయని అధికారులు వివరించారు.
దీనిపై మంత్రి స్పందిస్తూ%ౕ% తెలంగాణ రాష్ట్రంలో శాశ్వతంగా భూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతిష్టాత్మకమైన భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, ఈ భూభారతి చట్టంలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియకు భూమి సర్వే మ్యాపును జత పరచడం తప్పనిసరి చేసిన నేపథ్యంలో ప్రజానీకానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ విధానం అమలు జరిగేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలోని ఆయా మండలాల్లో భూలావాదేవీలు, భూ విస్తీర్ణాన్ని బట్టి సర్వేయర్లను నియమించాలని అధికారులకు సూచించారు. కర్ణాటక రాష్ట్రంలో దాదాపు 20ఏళ్ల క్రితం నియమితులైన సర్వేయర్లు కొనసాగుతూనే ఉన్నారని ఇక్కడ కూడా అదే విధానాన్ని అవలంభించడం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

## అటవీ ప్రాంతంగా కంచ గచ్చిబౌలి భూములు

హైదరాబాద్, మే 15 : కంచ గచ్చిబౌలి భూములను అటవీ ప్రాంతంగా ప్రకటించాలని కేంద్ర సాధికార కమిటీ (సీఈసీ) సిఫారసు చేసింది. ఆ భూముల నిర్వహణను అటవీ శాఖకు అప్పగించాలని కోరింది. అలాగే, అక్కడున్న జీవ వైవిధ్యం దృష్ట్యా ఆ భూములను వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972 కిందకు తెచ్చే అంశాన్ని కూడా పరిశీలించాలని సూచించింది. కంచ గచ్చిబౌలి భూములకు సంబంధించి సీఈసీ ఏప్రిల్‌లో మధ్యంతర నివేదిక ఇచ్చిన విషయ తెలిసిందే. తాజాగా తుది నివేదికను సుప్రీం కోర్టుకు తాజాగా సమర్పించింది. ఇందులో అనేక కీలకమైన సిఫారసులు చేసింది. “ఆ ప్రాంతంలో కొట్టేసిన చెట్ల స్థానంలో మళ్లీ మొక్కలు నాటి దట్టమైన పచ్చదనం పెంపొందించేలా చేయాలి. వచ్చే వర్షాకాలంలోనే ఈ పని చేపట్టాలి. భూసార, జల సంరక్షణ కార్యక్రమాలను కూడా చేపట్టాలి. అక్కడి జల వనరులన్నింటినీ వెట్ ల్యాండ్స్ సంరక్షణ, నిర్వహణ నిబంధనలు-2017 ప్రకారం సంరక్షించాలి. జీహెచ్ఎంసీ ఆ ప్రాంతంలో సరైన మురుగునీటి శుద్ధి ప్లాంట్లను వచ్చే ఏడాది కాలంలో ఏర్పాటు చేయాలి” అని సూచించింది. ఇక, రాష్ట్రంలోని అటవీ భూములను గుర్తించడానికి నిపుణుల కమిటీని రాష్ట్ర ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించాలని, ఆ కమిటీలో క్షేత్రస్థాయి అటవీ అధికారులు, వన్యప్రాణి నిపుణులు, జీవావరణవేత్తలు, ఐటీ, రిమోట్ సెన్సింగ్ నిపుణులు, సర్వే ఏజెన్సీలు ఉండాలని పేర్కొంది.

కోర్టు ఆదేశాల ప్రకారం అటవీ ప్రాంతాల్లా ఉన్నవాటిని ఈ కమిటీ గుర్తించాలని, ప్రైవేటు భూముల కంటే ప్రభుత్వ భూములను అటవీ ప్రాంతాలుగా గుర్తించే విషయంలో కమిటీ మరింత కఠినంగా ఉండాలని సిఫారసు చేసింది. రాజ్యాంగంలోని 48ఎ, 21 ప్రకరణల ప్రకారం ప్రభుత్వంపై సదరు బాధ్యత ఉంటుందని తెలిపింది. గ్రామీణ ప్రాంతాల్లో అటవీ భూముల్లాంటివి ఎక్కువగానే ఉంటాయని, పట్టణ ప్రాంతాల్లో అక్కడక్కడా మాత్రమే ఉంటాయని, డీమ్డ్ ఫారెస్టుగా ఏ భూమిని గుర్తించాలన్న విషయంపై నిపుణుల కమిటీ ఈ వైవిధ్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలని తెలిపింది. వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ఉన్నతస్థాయి కమిటీని వేయాలని సిఫారసు చేసింది. ఇందులో పీసీసీఎఫ్, సీసీఎల్ఏ, న్యాయ నిపుణులు, పర్యావరణవేత్తలు ఉండాలని సూచించింది. ప్రభుత్వ, సంస్థలకు చెందిన భూములను అటవీ ప్రాంతాలుగా గుర్తించేందుకు ఎలాంటి పద్ధతి అనుసరించాలన్న దానిపై ఈ కమిటీ పని చేయాలని సిఫారసు చేసింది. అలాగే, సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా నెరవేర్చేలా ఈ కమిటీ పర్యవేక్షించాలని సూచించింది. సీఈసీ సూచనల మేరకు కంచ గచ్చిబౌలిలో తొలగించిన చెట్ల పరిమాణాన్ని నిర్ధారించేందుకు ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియాకు అయిన రూ.14.52 లక్షల ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరించాలని, ఆ మొత్తాన్ని ఫారెస్ట్ సర్వే ఆఫ్ ఇండియాకు చెల్లించాలని సూచించింది.



## పుష్కర స్నానంతో మహా పుణ్యం

అభివృద్ధి కి తక్కువ సమయం కేటాయింపు చేసి రాష్ట్ర అభివృద్ధికి ఎక్కువ సమయం కేటాయించాలని తెలిపారు.
శ్రీధర్ బాబు రోజుకు 18 గంటలు పని చేస్తున్నారని కొనియాడారు. కాళేశ్వరం అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ చేయాలని మంత్రి కోరారని, కానీ రూ.100 కోట్లు కావాలని అడిగారని తాను రూ.200.కోట్లు ఇస్తానని ప్రముఖ పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.

రాష్ట్రంలోనే కాళేశ్వరాన్ని గొప్పగా అభివృద్ధి చేయాడానికి వంద కాదు, రెండు వందల కోట్లు కేటాయించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా అన్నారు. గోదావరి, కృష్ణా పుష్కరాలను, సమ్మక్క సారాలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరుపున గ్రీన్ ఛానల్ లో నిధులు విడుదల చేస్తా అన్నారు.

మంథని నియోజక వర్గం ప్రజలు అదృష్టంగా గర్వంగా ఫీలయ్యే నాయకుడు మంత్రి శ్రీధర్ బాబు అని, తప్పకుండా మంథని నియోజక వర్గం అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. సరస్వతి పుష్కరాలు ఘనంగా నిర్వహించుటకు ఏర్పాట్లు చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను, ఇతర శాఖల అధికారులను అభినందించారు

# మృత్యువాత

రాష్ట్రంలో ఎండలు మండిపోతున్నాయి. వడదెబ్బతో గురువారం నలుగురు మృత్యువాత పడ్డారు. మృతుల్లో ముగ్గురు ఖమ్మం జిల్లా వారే. ఖమ్మం శుక్రవారిపేట కాలనీలోని కూరగాయల వ్యాపారి ఎస్కే రఫీ బాబు (44), మామిళ్లగూడేనికి వెళ్లే దారిలో బ్రిడ్జి పక్కన ఓ గుర్తు తెలియని వృద్ధుడు, తిరుమలాయపాలెం మం డలం జల్లేపల్లిలో వృద్ధురాలు ఇండ్ల రాజమ్మ (58) వడదెబ్బతో అస్వస్థతకు గురై మరణించారు. జనగామ జిల్లా లింగాలఘణపురం మండలం వనపర్తిలో ఉపాధి కూలీ ఎర్ర సుధాకర్ (54)కు పని ప్రదేశంలో ఎండదెబ్బ తగిలి కుప్పకూలాడు. ప్రాథమిక చికి త్స అందించేలోపే ప్రాణాలు కోల్పోయాడు. హైదరాబాద్ సహా జిల్లాల్లో అక్కడక్కడ కురిసిన వానలతో కొన్నిచోట్ల కొనుగో లు కేంద్రాల్లో ధాన్యం తడవడంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. హైదరాబాద్‌లోని కొన్ని ప్రాంతాల్లో తెల్లవారు జామున భారీ వర్షం కురిసింది.

గోల్కొండలో అత్యధికంగా 3 సెంమీ వర్షపాతం నమోదైంది. సంగారెడ్డి జిల్లాలో ఈదురు గాలులతో కురిసిన వర్షంతో సంగారెడ్డి, హత్నూర, చౌటకూర్ మండలాల్లో కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి రైతులకు నష్టం వాటిల్లింది. కొండాపూర్ కొనుగోలు కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని ఎమ్మెల్యే చింతా ప్ర భాకర్ పరిశీలించారు. జిన్నారంలో కొనుగోలు కేంద్రంతోపాటు రోడ్లపై ఆరబోసిన దాన్యం తడిసిపోయింది. జోగిపేట మార్కె ట్ యార్డులో వర్షానికి వడ్లు కొట్టుకుపోయాయి. మెదక్ జిల్లా రేగోడు, అల్లాదుర్గం, పాపన్నపేట, చిల్‌పచెడ్, వెల్దుర్తి తదితర మండలాల్లో తెల్లవారు జామునే భారీ వర్షం పడింది. ఆయా ప్రాంతాల్లోనూ రైతులు ధాన్యాన్ని కాపాడుకునేందుకు ఇబ్బందులు పడ్డారు.

## 19న రాష్ట్ర క్యాబినెట్ సమావేశం?

హైదరాబాద్, మే 15: రాష్ట్ర క్యాబినెట్ సమావేశం ఈ నెల 19న జరిగే అవకాశం ఉంది. జూన్ 2న నిర్వహించే రాష్ట్ర అవతరణ దినోత్సవంపై ఈ భేటీలో చర్చించనున్నారని సమాచారం. నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ‘రాజీవ్ యువ వికాసం’ పథకాన్ని ప్రారంభించిన విషయం తెలిసిందే.

ఈ పథకం కింద ఎంత మంది అర్హులవుతారు, ఎంతమేర నిధులు అవసరమవుతాయన్న వివరాలపై క్యాబినెట్ సమావేశంలో చర్చించే అవకాశాలున్నాయి. కంచ గచ్చిబౌలి భూముల విషయంపై కూడా మంత్రిమండలి చర్చించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## అతిగా మద్యం త్రాగి వాహనాలు నడిపిన కేసులలో 13 మందికి జరిమానా




భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 15/అక్షరం లిగల్ న్యూస్ -: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం కోర్టులో 13 మందికి జరిమానా విధిస్తూ స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ మెండు రాజమల్లు గురువారం తీర్పుచెప్పారు. కొత్తగూడెం వన్ టౌన్ ఎస్. హెచ్. ఓ. కరుణాకర్ ( సి. ఐ.) కథనం ప్రకారం వాహనాలు నడుపుతుండగా ముగ్గురిని (3) ఆపి బ్రేత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మద్యం తాగినట్టు రుజువుగా కోర్టులో ప్రవేశపెట్టగా మెజిస్ట్రేట్ ముందు వారు నేరం ఒప్పుకొనగా జరిమానా విధించారు. లక్ష్మీదేవిపల్లి ఎస్.హెచ్. ఓ.- జి. రమణారెడ్డి కథనం ప్రకారం ఇద్దరు (2) మద్యం త్రాగి వాహనంలో నడుచుండగా బ్రీతింగ్ అనలైజర్ ద్వారా పరీక్షించగా వారు మధ్య%శీ% త్రాగినట్లు రుజువు కాగా కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి నేరం ఒప్పుకొనగా మేజిస్ట్రేట్ %ఖు%జరిమానా విధించగా, అట్టి జరిమానా చెల్లించారు. పాల్వంచ టౌన్ ఎస్ హెచ్ ఓ. ఐ. జీవనరాజ్ పర్యవేక్షణలో వాహన తనిఖీ చేయుచుండగా ఏనామండుగురు (8) వ్యక్తులు మద్యం త్రాగి వాహనం నడుపుతూ పట్టుబడ్డారు.వారికి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా మద్యం తాగినట్లుగా రుజువు కాగా కోర్టులో ప్రవేశ పెట్టగా మెజిస్ట్రేట్ విచారించగా నేరం ఒప్పుకున్నారు.వెంటనే జరిమానాలు విధించగా అట్టి జర్మానాలు చెల్లించారు.

## యాదగిరిగుట్టకు అందాల భామలు !

మిస్ వరల్డ్ పోటీదారుల బృందం ఈరోజు (గురువారం) యాదగిరిగుట్టను సందర్శించింది. భారతీయ సాంప్రదాయ చీరలలో వారు ఆలయాన్ని సందర్శించారు.

ఈ సందర్భంగా, ఆలయ అధికారులు ప్రపంచ అందగత్తెలకు ఘన స్వాగతం పలికారు. తరువాత, వారు స్వామిని దర్శించుకుని అఖండదీపరాధనలో పాల్గొన్నారు.
పోచంపల్లిలో ఆఫ్రికా భామలు !
మరోవైపు పోచంపల్లిని మరో పోటీదారుల బృందం సందర్శిస్తోంది. ఆఫ్రికా ఖండానికి చెందిన 25 మంది ప్రపంచ సుందరీమణుల ఆ బృందంలో ఉన్నారు. అందగత్తెలు ఇక్కత్ చీరల ప్రత్యేకత మరియు తయారీ ప్రక్రియను పరిశీలించారు..



# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలి...

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
ఆయిల్ పామ్ పంట సాగు లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలి..
ప్రతి వారం ఆయిల్ పామ్ సాగు తోటల ఫీల్డ్ విజిట్...
ప్రతి గ్రామంలో మరో 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేయాలి..
కొనుగోలు కేంద్రాలు, మార్కెట్ యార్డు లలో ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలి..
ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్








**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 15 (అక్షరంన్యూస్)**

ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను ప్రణాళికాబద్ధంగా చేరుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆయిల్ పామ్ సాగు, వ్యవసాయ శాఖ పనితీరుపై అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి గత 8 నెలల కాలంలో ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తరణ దాదాపు రెండింతలు చేసుకోగలిగామని, దీనికి కృషి చేసిన అధికారులకు కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం లక్ష్యాలను పూర్తి చేసిన క్లస్టర్ అధికారులను అభినందిస్తూ వారి అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి మండలంలో అధికంగా ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేసిన క్లస్టర్, తక్కువ జరిగిన క్లస్టర్ మధ్యలో గల అంతరాలను, కారణాలను తెలుసుకొని మంచి ఫలితాలు సాధిస్తున్న క్లస్టర్ లలో అనుసరిస్తున్న పద్ధతులను అందరూ పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, వానాకాలం నుంచి డీడీలు తీసిన రైతుల పొలాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి ఆ సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు.

ఆయిల్ పామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ పామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.

వ్యవసాయ విస్తరణ, హార్టికల్చర్ అధికారులు రైతుల పొలాల దగ్గరికి వెళ్లి ఆయిల్ పామ్ పండిస్తున్న రైతులతో మాట్లాడించాలని కలెక్టర్ తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారి తన క్లస్టర్ లోని ప్రతి గ్రామంలో కనీసం 10 ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు విస్తరించేలా చర్యలు చేపట్టాలని, మనం కేటాయించిన లక్ష్యం చాలా తక్కువగా ఉందని, దీనిని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు.

గ్రామంలో 100 ఎకరాలలో ఆయిల్ పంట సాగు విస్తరణ జరిగితే అక్కడ కలెక్షన్ సెంటర్ కూడా ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. మన దేశంలో ఎక్కువ శాతం అవసరమైన వంటనూనె ఇతర దేశాల నుంచి వస్తుందని, మన రైతులు పండించే పంటకు తప్పనిసరిగా అద్భుతమైన మార్కెట్ ఉంటుందని, దీని గురించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు.

జిల్లాలో ఉన్న ధాన్యం, మిర్చి, పత్తి పంట కొనుగోలు కేంద్రాల వద్ద ఆయిల్ పామ్ ఫ్లెక్సీలు, వ్యవసాయ మార్కెట్ యార్డు లలో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ సాగు లాభాలను వివరించాలని కలెక్టర్ అన్నారు. మక్క, వరి, పత్తి, మిర్చి పంటలు సాగు చేయడం వల్ల వచ్చే ఆదాయం, ఆయిల్ పామ్ పంట వల్ల వచ్చే ఆదాయం వివరాలతో కరపత్రాలను ముద్రించాలని అన్నారు.

ఖమ్మం జిల్లాలో ఉన్న ఆయిల్ పామ్ సాగు తోటలను రైతులు పరిశీలించేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. 40 మంది రైతులను సమీకరించి వారికి బస్సు ఏర్పాటు చేసి ఫీల్డ్ విజిట్ తీసుకుని వెళ్లాలని, మన జిల్లాలో వచ్చే వారం నుంచి రెగ్యులర్ గా ఫీల్డ్ విజిట్ జరగాలని, ప్రతి క్లస్టర్ నుంచి ఫీల్డ్ విజిట్ చేసేందుకు రైతులను గుర్తించి వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.

నకిలీ విత్తనాలు అమ్మే వారి పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. మన క్లస్టర్ పరిధిలో మిర్చి క్లస్టర్ ఎన్ని ఉన్నాయో పరిశీలించి తనిఖీ చేయాలని, నర్సరీ అనుమతి ఉందా, నిబంధనలు పాటిస్తున్నారా వంటివి గమనించాలని అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో తప్పనిసరిగా రసీదు పొందాలని, ఈ అంశాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ వ్యవసాయ అధికారులను ఆదేశించారు. గ్రామాలలో నివాసం ఉండే వారి వద్ద నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ఆయిల్ పామ్, ఉద్యానశాఖ బ్రోచర్ లను ఆవిష్కరించారు.

ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ సెరికల్చర్ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, నీటిపారుదల శాఖ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఏ.ఈ.ఓలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకం - ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ మే 20 సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి : జేఏసీ .



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 15/అక్షరం న్యూస్ -**

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏ పరిశ్రమను ప్రభుత్వ రంగంలో లేకుండా కార్పొరేట్లకు కట్టబెట్టాదాన్ని వ్యతిరేకిస్తూ మే 20 తారీకున సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటియుసి, ఐ ఎన్ టి సి, సిఐటియు, టీజీబికేఎస్, ఐ ఎఫ్ టి యు సంఘాల నేతలు కార్మికులకు విజ్ఞప్తి చేశారు.

కొత్తగూడెం ఏరియా ఎస్ ఎన్ పి సి మరియు ఆర్ సి హెచ్ పి లో జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన ఫిట్ మీటింగ్లో ఏఐటియుసి బ్రాంచి కార్యదర్శి మల్లిఖార్జున్, ఐ ఎన్ టి యూ సి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, సిఐటియు బ్రాంచి కార్యదర్శి విజయగిరి శ్రీనివాస్, టీజీబికేఎస్ బ్రాంచి కార్యదర్శి గడప రాజయ్య కార్మిక సంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిఘటించారు. కేంద్రంలోని మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారులకు వచ్చిన దగ్గర నుండి కొత్త లేబర్ కోడ్స్ అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తూ ఉన్నది. ఈ కొత్త లేబర్ కోడ్స్ కార్మిక హక్కులను అరిస్తాయని వీటి అమలు ప్రతిపాదనను ఉపశమరించుకోవాలని దేశవ్యాప్తంగా కార్మిక వర్గం ఆందోళన చేస్తున్న మోడీ ప్రభుత్వం పెడచెవిన పెడుతుంది దీనిని నిరసిస్తూ మే 20 తారీకున సమ్మె సింగరేణిలో విజయవంతం చేయాలని కార్మికులను కోరారు.

నాలుగు లేబర్ కోడ్ లు రద్దు కోసం భారతదేశ కార్మిక వర్గం ఉద్యమంలో సింగరేణి కొత్తగూడెం పర్మినెంట్/ కాంటాక్ట్ కార్మికులు పాల్గొనాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఏఐటియుసి, ఐఎన్టియూసి, సిఐటియు నాయకులు గట్టయ్య, కత్తెర్ల రాములు, సంధ్యబోయిన శ్రీనివాస్ , హుమాయూన్, గడల నరసింహారావు , బూటకపు రాజేశ్వరరావు, మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జనార్ధన్, కుమార స్వామి, అనుక్ రాజ్, మంతెని నరసింహ, గౌస్, దాసరి శ్రీనివాస్, నర్సింగ్, రమేష్ , అశోక్, ప్రేమ్, లాలహ్మద్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న మానస నాని, మట్టా ప్రసాద్..





**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 15 (అక్షరంన్యూస్)**

వేంసూరు: అడసర్లపాడు గ్రామంలో మునగాల శ్రీనివాసరావు, పుష్పలీల (లేటు) దంపతుల ఆహ్వానం మేరకు వారి ఇంట జరుగుతున్న వివాహ వేడుకలో పాల్గొని పెళ్లి కుమారుడిని ఆశీర్వదించిన మానస నాని, మట్టా ప్రసాద్, మునగాల సురేష్, కనమత రెడ్డి నాగేందర్ రెడ్డి, ఓలేటి అజిత్ కుమార్ ఈ వేడుకలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.అదేవిధంగా: గుజ్జుల వారి నూతన వస్త్రాలకరణ వేడుకలో పాల్గొన్న...మానస నాని, మట్టా ప్రసాద్

సత్తుపల్లి: మండల పరిధిలోని సత్యనారాయణపురం గ్రామానికి చెందిన
గుజ్జులా నాగరాజు భవాని దంపతుల ఆహ్వానం మేరకు వారి కుమారుల నూతన వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన మానస నాని, మట్టా ప్రసాద్, పిడుగు సత్యనారాయణ, దొడ్డ అమ్ములు, గుంటుపల్లి చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# మే 20 దేశ వ్యాప్తసమ్మెలో అన్ని వర్గాల కార్మికులు పాల్గొనాలి...





### సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు..భూక్య రమేష్ పిలుపు.



**భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 15/అక్షరం న్యూస్ -**

మే 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెలో కొత్తగూడెం పట్టణంలో ఉన్నటువంటి అన్ని వర్గాల కార్మికులు వివిధ రంగాల్లో పనిచేస్తున్న శ్రామిక వర్గం అంతా మే 20న జరుగుతున్న దేశవ్యాప్త సమయంలో పాల్గొని జయప్రదం చేయాలని భూక్య రమేష్ పిలుపునిచ్చారు. కొత్తగూడెం పట్టణంలో ఆటో కార్మికుల వద్ద ,కార్ డ్రైవర్ కార్మికుల వద్ద, ఆర్టీసీ కార్మికుల వద్ద, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ సంబంధించిన అన్ని అడ్డాల వద్ద సిఐటియు ఆధ్వర్యంలో గ్రూప్ మీటింగ్స్ నిర్వహించడం జరిగింది. ఈ మీటింగ్లలో భూక్య రమేష్ మాట్లాడుతూ ట్రాన్స్పోర్ట్ కార్మికులకు అన్యాయం చేసే విధంగా ప్రత్యక్ష పరోక్ష పన్నుల ద్వారా సంపాదించిన సంపాదన మొత్తం టాక్స్ లకే కట్టే విధంగా ఉన్నటువంటి చట్టాలన్నీ రద్దుచేసి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు న్యాయం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు టాక్సీల పేరుతో ఇన్సూరెన్స్ ల పేరుతో ఫైనాన్స్ పేరుతో... ఆర్థిక సమస్యలతో ఇప్పటికే సతమవుతమవుతున్న ట్రాన్స్పోర్ట్ కార్మికులందరికీ ప్రభుత్వమే ప్రత్యేకమైన పథకం ద్వారా "సహకార్ " ఏర్పాటుచేసి ఈ యాప్ ద్వారా ట్రాన్స్పోర్ట్ కార్మికులకు కిరాయిలు అందేలాగా ప్రజలకు అనుసంధానం చేస్తూ న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రమాదవశాత్తు మరణించిన ప్రతి కార్మికులకు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని వారు కోరారు కార్మిక చట్టాల ప్రకారం సహాయం అందించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందని ఆయన తెలిపారు. అటువంటి బాధ్యతను తప్పుకొని నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకువచ్చి ట్రాన్స్పోర్ట్ కార్మికులకు అన్యాయం చేసే విధంగా చేస్తున్న ప్రయత్నాన్ని తిప్పికొట్టేలా మే 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె జరగబోతుందని భారతదేశ వ్యాప్తంగా ఉన్న కార్మిక వర్గం ట్రాన్స్పోర్ట్ కార్మికులందరూ ఈ సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు. నాలుగు లేబర్ కోళ్లు రద్దు అయ్యే వరకు కార్మిక వర్గం అంతా ఐక్యంగా ఉద్యమించాలని కేంద్ర బిజెపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్పోర్ట్ కార్మికులు గణేష్ రవి నరసింహ సైదులు, వీరస్వామి నరసింహారావు తదితరులు .

## సిబిల్ స్కోర్ కు రాజీవ్ యువ వికాసం ఎంపికకు సంబంధం లేదు..

### అసత్య ప్రచారాలను నమ్మవద్దు ..
### జిల్లా కాంగ్రెస్ పార్టీ నేత పరికపల్లి శ్రీనివాస్

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 15/ వైరా (అక్షరంన్యూస్)**

కొనిజర్ల మండల కేంద్రం నందు గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో
కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... గత పదేళ్ల దొరల పాలనలో కల్వకుంట్ల కుటుంబానికే తప్ప తెలంగాణ రాష్ట్రంలోని ఏ ఒక్క నిరుద్యోగికి ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వకపోవడమే కాక, యువతకు ప్రభుత్వం తరఫున ఏమాత్రం లబ్ధి చేకూరలేదని, కానీ ఇందిరమ్మ రాజ్యంలో యువత స్వయం ఉపాధితో కుటుంబానికి అండగా ఉండాలనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో యువతకు స్వయం ఉపాధి కోసం తీసుకొచ్చిన రాజీవ్ యువవికాసం పథకం లబ్ధిదారుల ఎంపిక సిబిల్ స్కోర్ ఆధారంగా జరుగుతుందని కొంతమంది దుష్ట శక్తులు చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో నిరుద్యోగులకు వరంగా రాజీవ్ యువ వికాసం పథకం తీసుకువచ్చాం. ప్రతిపక్షాలు రాజకీయాల కోసం యువత జీవితాలతో ఆడుకోవద్దు. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా వేగంగా జరుగుతుంది. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం



## తల్లి తండ్రులు తమ సంతానానికి ఇచ్చే అత్యుత్తమ బహుమానం చక్కని చదువు సంస్కారాలే.

### మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్....షేఖ్ అబ్దుల్ బాసిత్.

భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 15/అక్షరం న్యూస్ –:

చదువు సంస్కారం మంచిని మానవతా విలువలు నేర్పాలి అని మోడ్రన్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు.

స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న వేసవి శిక్షణా తరగతుల్లో ఆయన మాట్లాడుతూ, ప్రతి ముస్లిం స్త్రీ పురుషులు తప్పనిసరిగా జ్ఞానాన్ని ఆర్జించాలని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారు అని అన్నారు. చదువు అంటే డిగ్రీ పట్టా, మార్కుల పత్రం కాదని, చదువు చక్కని సంస్కారం, ఉత్తమ నైతిక విలువలు కలిగిన మంచి మనిషిగా జీవించే మార్గం చూపాలని అన్నారు. విద్యార్థులు ముఖ్యంగా కన్న తల్లితండ్రులను, జ్ఞానాన్ని నేర్పే గురువులను గౌరవించటం నేర్చుకోవాలి అన్నారు.

పూర్వం గురుకులాల్లో ఉత్తమ కుటుంబ విలువలు, సమాజం పట్ల బాధ్యత కలిగి జీవించడం నేర్పేవారని, నేడు విద్యా వ్యాపార వస్తువుగా మారిపోయింది అని మంచి నడవడిక నేర్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇలాంటి ఈ తరుణంలో యస్.ఐ. ఓ ఇలా వేసవి శిక్షణా తరగతులు ఏర్పాటు చేసి, విద్యార్థులకు నైతిక విలువలు బోధించడం హర్షణీయం అని అన్నారు. కార్యక్రమంలో ఎస్ ఐ ఓ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్, ముర్తజా తదితరులు పాల్గొన్నారు.



# రైతుకు రక్షణలేని రాష్ట్రం ఇది!

**పంట తడిచినా... ప్రభుత్వ గుండె తడవలేదా?**
**ఐకేపీ కేంద్రాలు %-% నాటకమే తప్ప కొనుగోలే లేదు..**
**తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయండి..**
**క్వాలిటీ పేరుతో తలుపులు వద్దు.. ధర తగ్గించ వద్దు...**
**భారతీయ జనతా పార్టీ ఖమ్మం**
**జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు**







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 15/ వైరా (అక్షరంన్యూస్)

అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయకపోతే, రైతుల భవిష్యత్తును అంధకారంలో పడిపోతుందని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలోని వైరా మండలంలో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను, రైతుల పండించిన పంటలను పరిశీలించిన వారు ప్రభుత్వం తీరుపై ఆగ్రహాన్ని వ్యక్తపరిచారు.'అన్నదాతను ఆదుకోవాల్సిన బాధ్యత ఉన్న ప్రభుత్వం, తడిసిన ధాన్యాన్ని నెత్తుటితో పోలి చూస్తూ తలుపులు మూసుకోవడం అసహ్యకరమైన క్రూరత" అని ఆయన మండిపడ్డారు. ధాన్యంలో 'క్వాలిటీ' పేరుతో కొనుగోలు చేయకుండా రైతులను మోసం చేయడం దారుణమని, ఇది సజీవంగా ఉన్న వ్యవసాయరంగానికి ప్రభుత్వమే పాడె కట్టే పని చేస్తున్నదని విమర్శించారు.

"ఎప్పుడు వర్షాలు పడతాయో తెలిసినా, ప్రభుత్వ యంత్రాంగం కనీస భద్రతా ఏర్పాట్లు చేయకపోవడం ం ఇది అలసత్వం కాదు, అది నేరం," అని కోటేశ్వరరావు ధ్వజమెత్తారు. రైతులు తమ ధాన్యాన్ని కల్లాల్లో ఆరబోసి, గగుర్పాటు వేళ్ళలో గడిపే స్థితికి రావడం పాలకుల పాలనాపరమైన దౌర్భాగ్యం అని పేర్కొన్నారు.
ఐకేపీ కేంద్రాలను ఎమ్మెల్యేలు రంగురంగుల ఫ్లెక్సీలతో ప్రారంభించినా, ఒక్క బస్తా కూడా ఇప్పటివరకు కొనుగోలు చేయలేదన్న వాస్తవం ప్రభుత్వ నాటకాలను బట్టబయలు చేస్తోందన్నారు. "కేటాయింపులు లేని మిల్లులతో ఎలా కొనుగోలు జరుగుతుంది? కేంద్రాలు తెరిచి రైతులకు మభ్యపెడతారా?" అని ఘాటుగా ప్రశ్నించారు.

ధాన్యాన్ని రైతులు కళ్లతో చూడలేరు, ప్రభుత్వం చేతులెత్తేస్తే ఎవరు నష్టపరిచిన ధాన్యాన్ని భర్తీ చేస్తారు? అన్నదాత గళం వినిపించకుండా అధికార యంత్రాంగం తలదాచుకోవడం సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి మిల్లుల కేటాయింపు జరిపి, తడిసిన ధాన్యాన్ని పూర్తిగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకూ కొనుగోలు చేసిన ధాన్యానికి కూడా రైతులకు డబ్బులు జమ కాలేదని గుర్తుచేశారు.
"ఈ ప్రభుత్వం రైతుకు ప్రత్యక్ష శత్రువుగా మారుతోంది. నామమాత్రపు ప్రకటనలతో కాకుండా, తక్షణ చర్యలతో రైతులకు మద్దతుగా నిలవాలి. లేనిపక్షంలో బీజేపీ రైతుల పక్షాన ఉద్యమాన్ని ప్రారంభించేందుకు సిద్ధంగా ఉంది" అని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సన్న ఉదయ ప్రతాప్ , భూక్యా శ్యామ్, నరుకుల వెంకటేశ్వర్లు, గుత్తా వెంకటేశ్వర్లు, మందడపు సుబ్బారావు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, మనుబోలు వెంకటకృష్ణ , దోసపాటి కళ్యాణ్ , బండారు నరేష్, తొడుపునూరి రవీందర్, ఆపద రామారావు, చింతనపు రామారావు, నకిరేకంటి వీరభద్రం, అల్లిక అంజయ్య, ఏలూరి నాగేశ్వరరావు, జ్వాల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మాస్టర్ ప్లాన్ త్వరలో ఆమోదం

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,**
**చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు**
**ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల..**







ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 15( అక్షరంన్యూస్)

నగరం అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రూపొందించిన మాస్టర్ ప్లాన్ ఫైనల్ చేసి ప్రభుత్వంచే ఆమోదింప చేసుకుంటామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 20వ డివిజన్ రామచంద్రయ్య నగర్ లో టి.యు.ఎఫ్.ఐ. డి.సి. నిధులు 72 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా లిమంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూలి రెవెన్యూ సంబంధించిన భూ సమస్యల అంశాలను అదనపు కలెక్టర్, మున్సిపాలిటీకి సంబంధించిన అంశాలను కమీషనర్ బాధ్యత తీసుకొని పరిష్కరించాలని అన్నారు.ఖమ్మం నగర అభివృద్ధి మాస్టర్ ప్లాన్ త్వరలోనే ఆమోదించడం జరుగుతుందని, ఫైనల్ చేసే ముందు ప్రజాప్రతినిధులను సంప్రదిస్తామని అన్నారు. ఖమ్మం మాస్టర్ ప్లాన్ ఆమోదం పొందిన తర్వాత పెండింగ్ భవన నిర్మాణాలు అనుమతులు త్వరగా జారీ చేయాలని అన్నారు.ప్రభుత్వ భూములను రక్షించి ప్రజలకు ఉపయోగపడే విధంగా చేయాలని అదనపు కలెక్టర్ కు సూచించారు. నగర అభివృద్ధికి మనమంతా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. నగరంలో పేద ప్రజలకు మధ్య తరగతి వారికి ఏం కావాలో ఒక్కొక్కటిగా పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటానని, ప్రశాంతమైన ప్రగతి సాధించిన ఖమ్మంను తయారు చేస్తామని అన్నారు. పేదలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని రకాల హామీలను అమలు చేస్తూ అభివృద్ధి పనులను కూడా ఎక్కడ వెనకాడకుండా పూర్తి చేస్తామని అన్నారు.ఈ సందర్భంగా లినగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూలి నగర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ తయారు చేశామని, వచ్చే వారం నాటికి డ్రాఫ్ట్ నోటిఫికేషన్ వెలువడుతుందని తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58 ప్రకారం పట్టాలు సంబంధించి రెవెన్యూ శాఖతో సమన్వయం చేసుకుంటూ వెరిఫికేషన్ చేస్తున్నామని, ఇది పూర్తయిన తర్వాత ప్రత్యేక రెవెన్యూ క్యాంపెయిన్ నిర్వహించి అర్హులకు ఇంటి పట్టాలు, హౌస్ నెంబర్ కేటాయిస్తామని అన్నారు.ప్రభుత్వ భూముల సంరక్షణకు కూడా కోర్టు ఆదేశాల ప్రకారం ఏడి సర్వే అండ్ ల్యాండ్ అధికారులతో ప్రత్యేకంగా సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమికి ఫెన్సింగ్ వేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో లిఅదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ,లి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించిన భూములు ఆక్రమణకు గురైనట్లు సమాచారం అందిందని, రేపటి వరకు దానిని స్వాధీనం చేసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పూనుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతీమా జోహారా, స్థానిక కార్పొరేటర్ ప్రశాంతి లక్ష్మి, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి, నిర్మాణ పనులకు ప్రభుత్వ స్థలాలు పరిశీలించిన..జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 15 (అక్షరంన్యూస్)

జిల్లాలో పలు అభివృద్ధి, నిర్మాణాల పనులకు అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, రఘునాథపాలెం మండలంలో పర్యటించారు. ప్రభుత్వం చేపట్టే నూతన నిర్మాణాలకు స్థల సేకరణ కోసం పలు ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. టిటిడి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం నిర్మాణం కోసం పువ్వాడ ఉదయ్ నగర్ గుట్ట పైకి ఎక్కి అనువైన స్థలం, రహదారికి మార్గాలను అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జింకలతండా, పువ్వాడ ఉదయ్ నగర్ ల పూర్తిస్థాయి స్థలాల మ్యాప్ లను సిద్దంచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట రఘునాథపాలెం తహసీల్దార్ లూథర్ విల్సన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



## కేశవాపురం గ్రామ శివారులో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయానికి రోడ్డుకు మరమ్మత్తులు..

**ఎమ్మెల్యే మంత్రికి కృతజ్ఞతలు తెలిపిన నాయకులు..**





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 15 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ మండలం కేశవాపురం గ్రామ శివారులో అతి పురాతన కాలం నాటి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయం ఉన్నది. ఈ ఆలయానికి కేశవాపురం గ్రామం నుంచి ఒక డొంక రోడ్డు ఉన్నది భక్తులు అనేక సంవత్సరాల నుంచి ఈ డొంక రోడ్డు ద్వారా ఆలయానికి వెళ్లేవారు. గత రెండు సంవత్సరాల క్రితం భారీగా వర్షాలు మరియు వరదలు ఎక్కువగా రావడం వలన ఆ రోడ్డు నాలుగు చోట్ల పెద్ద గండ్లు పడ్డాయి. భక్తులు ఆలయానికి కాలినడకన వెళ్లడానికి అనేక ఇబ్బందులు పడేవారు. దీనివలన వేరే మార్గం లేక భక్తులు ఆలయానికి కొత్తగా నిర్మిస్తున్న గ్రీన్ఫీల్డ్ హైవే రోడ్డు మార్గం ద్వారా ఆలయానికి వెళ్లి దర్శనం చేసుకునేవారు. ఈ మధ్యకాలంలో హైవే పునులు త్వరగా పూర్తి అవ్వడం వలన గ్రీన్ఫీల్డ్ హైవే వారు ఆ రోడ్డును కూడా బ్లాక్ చేయడం జరిగింది. ఇంకా ప్రజలు ఆలయానికి వెళ్ళుటకు వేరే దారి లేక ఇబ్బందులు పడుతున్న సమయంలో కేశవాపురం గ్రామ ప్రజలు ఈ రోడ్డు పరిస్థితిని కట్టా వెంకట నారాయణ దృష్టికి వారు తీసుకెళ్లగా సానుకూలంగా స్పందించి ఈ సమస్యను స్థానిక ఎమ్మెల్యే సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ కి వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరావు కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. వారు నేషనల్ హైవే వారితో మాట్లాడతామని చెప్పారు. ఈ ప్రాసెస్ అంతా కొంత సమయం పట్టే విధంగా ఉండడం వలన ఏదో విధంగా ఎల్లమ్మ తల్లి ఆలయానికి దారి చేయాలని ఉద్దేశంతో కొంతమంది కేశవాపురం గ్రామ పెద్దల సహకారంతో ఎల్లమ్మ తల్లి ఆలయానికి వెళ్లే రోడ్డులో ఉన్న గండ్లను పూడ్చి, రోడ్డుకి ఇరువైపుల ఉన్న కంప చెట్లను జెసిపి సహాయంతో తొలగించడం జరిగిందని తెలిపారు. ఒక చోటులో లెవెల్ కాజువే, మూడు చోట్ల ఆర్ సి సి పైపులు వేసి రోడ్డు ను లెవెల్ చేయడం జరిగింది. ఈ కాజువే పనులు రెండు రోజుల్లో పూర్తి అవుతుంది. ఇకనుంచి భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా కాలినడకన ద్వారా మరియు మోటార్ సైకిల్ ద్వారా సంతోషంగా ఎల్లమ్మ తల్లి ఆలయానికి వచ్చి దర్శనం చేసుకోవచ్చు. ఇలాంటి మహోన్నతమైన కార్యక్రమాన్ని ఇంతటి ఘనవిజయవంతం చేయడానికి కారణం సూర్యదేవర సత్యనారాయణ, చిన్నంశెట్టి శ్రీనివాసరావు, సాదం రమేష్, రావూరి ఇజ్రాయిల్, వనిగండ్ల పిచ్చయ్య, బాపాటి సురేష్, చావా నరసింహారావు, రావిలాల వెంకటేశ్వర్లు, సాదం శీను, కట్టా వెంకట నారాయణ సహాయ, సహకారాలు తీసుకొని ఈ రోడ్డు పనిని పూర్తి చేశారు. ఇంకా ఈ రోడ్డుపై ఒక 150 ట్రక్కుల గ్రావెల్ రోడ్డుమీద పోసినట్లయితే బురద కాకుండా ఉండటానికి సహాయం చేయవలసిందిగా సత్తుపల్లి శాసనసభ్యులు శ్రీమతి మట్ట రాగమయి దయానంద్ విజయకుమార్ ని కోరారు. ఈ సమస్యను విని వారు సానుకూలంగా స్పందించి ఈ పనిని త్వరగా పూర్తి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## శాంతియుత వాతావరణంలో పండగలు జరుపుకోవాలి

**మత పెద్దలతో ఏఎస్పీ కార్యాలయంలో పీస్ కమిటీ మీటింగ్ ఏర్పాటు**
**ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్**



భద్రాద్రి కొత్తగూడెం మే 15 (అక్షరంన్యూస్)

శాంతియుత వాతావరణంలో పండుగలను ప్రజలు ఆనందంగా జరుపుకోవాలని భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ అన్నారు.జూన్ 7వ తేదీన జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా గురువారం ఏఎస్పీ కార్యాలయంలో మతపెద్దలతో పీస్ కమిటీ మీటింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ.. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా పండగలను ప్రతి ఒక్కరూ జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ప్రజలంతా పండుగలను మతసామరస్యంతో జరుపుకునే విధంగా ఆయా మతాల పెద్దలు ప్రజల్లో సమన్వయం ఏర్పడేలా చేయాలన్నారు. పండుగ ఏ మతానిది అయిన సామరస్యత చాలా మంచి సంబంధాలను పెంపొందిస్తుందన్నారు. వచ్చే నెల జరగబోయే బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా శాంతియుత వాతావరణంలో జరిగేలా మత పెద్దలు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే అసాంఘిక శక్తులపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని, ఎవరైనా గొడవలు సృష్టించేలా వ్యవహరిస్తే వెంటనే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ పీస్ కమిటీ సమావేశంలో టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ట్రాఫిక్ ఎస్సై తిరుపతి భద్రాచలంలోని మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లలో, పోలీస్ అధికారుల కార్యాలయాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలి

భద్రాద్రి కొత్తగూడెం మే15 (అక్షరంన్యూస్)

జిల్లాలోని అన్ని పోలీస్ కార్యాలయాలు మరియు పోలీస్ స్టేషన్లలో ఇంకుడు గుంతలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గురువారం తమ కార్యాలయం నుంచి విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంపొందించుకొని, భవిష్యత్తులో నీటి కొరతను అధిగమించవచ్చని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. భవిష్యత్ తరాలకు నీటి కొరత ఏర్పడకుండా వర్షపు నీటిని ఆదా చేసుకుంటూ ప్రజలందరూ బాధ్యతగా తమ నివాస ప్రదేశాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంకుడు గుంతల ఏర్పాటును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లా పోలీస్ కార్యాలయాల్లో మరియు పోలీస్ స్టేషన్ల ప్రాంగణాలలో ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకునే విధంగా అధికారులకు సూచించడం జరిగిందని తెలిపారు.

## హమాలి గుడిసెకు నిప్పంటించిన గుర్తు తెలియని వ్యక్తులు..
## సంఘటన స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎంపీపీ



**కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా, మే 15 అక్షరం న్యూస్:**
మండలంలోని మీర్జంపేట గ్రామంలో ఉన్న సీఐటీయూసీ హమాలీ కార్మికుల గుడిసె గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో పూర్తిగా కాలిపోయిందని హమాలి కార్మికులు వాపోయారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్ సంఘటన స్థలానికి పరిశీలించి హమాలీ సభ్యులకు తన వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య,మాజీ ఎంపీటీసీ పోశాల సదానందం గౌడ్,మాజీ ఎంపీటీసీ మొగిలి సదానందం, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు హమాలీ కార్మికులు తదితరులు ఉన్నారు.

## రామగుండం పాలక సంస్థలో
## అవినీతికి తావులేదు.. అదనపు కలెక్టర్



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎలాంటి అక్రమాలకు , అవినీతికి తావు లేకుండా రామగుండం నగరపాలక సంస్థ అన్ని సేవలు అందిస్తున్నదని అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ తెలిపారు. నిర్ణీత వ్యవధిలోనే ఫిర్యాదుల పరిష్కారం , ధృవీకరణ పత్రాల జారీ తదితర అన్ని రకాల సేవలు సామాన్య ప్రజలకు అందుబాటులో ఉన్నాయని అన్నారు. నగర పాలక సంస్థ అధికారులు , సిబ్బంది నిజాయితీ గా , సమర్ధవంతంగా సేవలందిస్తున్నప్పటికీ ఏమైనా లోపాలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎవరైనా లంచం అడిగితే అవినీతి నిరోధక శాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. అవినీతి నిరోధక శాఖ టోల్ ఫ్రీ నెంబర్ 1064 , మొబైల్ నెంబర్ 9440446106 అందరికీ తెలిసేలా తన ఆదేశాల మేరకు కార్యాలయం లో పలు చోట్ల నగర పాలక సంస్థ ఆద్వర్యంలోనే బోర్డులు ఏర్పాటు చేయించడం జరిగిందని అన్నారు. నగర పౌరులకు సుపరిపాలన పాలన అంది%శీ%చడానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## అనాథ ఆశ్రమంలో ఉన్న పిల్లలకు అన్నదానం చేసిన
## కీ.శే. గోసిక పోచమ్మ కుటుంబ సభ్యులు.




**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ గోసిక మోహన్ గారి మాతృ మూర్తి కీ.శే.గోసిక పోచమ్మ గారి 7వ వర్ధంతి సందర్భంగా గోదావరిఖని గాంధీనగర్ లో ఉన్న ఎం.డి.హెచ్.డబ్ల్యు ఎస్ ఎన్.జి.ఓ సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న అనాథ ఆశ్రమంలోని పిల్లలకు పోచమ్మ కుటుంబ సభ్యులు అన్నదానం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కె.కనకరాజ్, నగర కార్యవర్గ సభ్యులు తాళ్ళపెల్లి మల్లయ్య, తొడుపునూరి రమేశ్ కుమార్, మడికొండ ఓదేమ్మ మార్కపూరి సూర్య, ఆశ్రమ నిర్వాహకులు రాజయ్య తో పాటు పోచమ్మ గారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను రద్దు చేయాలి
### - కార్మిక సంఘాల జేఏసీ నాయకుల డిమాండ్



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 15 అక్షరం న్యూస్:**
కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువారం ఈనెల మే 20వ తేదీన ఒక్కరోజు దేశవ్యాప్తే సమ్మెలో భాగంగా ఏఐటీయూసీ ఆర్జీ3 బ్రాంచ్ సెక్రటరీ ఎం ఆర్ సి రెడ్డి అధ్యక్షతన ఓసిపి 2 లో అన్ని కార్మిక సంఘాల నాయకులతో జేఏసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సారయ్య, ఐఎన్టీయూసీ ఆర్జి త్రీ వైస్ ప్రెసిడెంట్ కూడా రవీందర్ రెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ముత్యంరావు, టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక కర్షక వ్యతిరేక విధానాలకు మరియు నాలుగు లేబర్ కోడ్ ల రద్దు చేయాలి. కాంట్రాక్ట్ కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారము సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి. సింగరేణికి చెల్లించాల్సిన అప్పు సుమారు 40 వేల కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలి. బొగ్గు తీసే పనుల్లో పర్మనెంట్ కార్మికులనే నియమించాలి. నూతన బొగ్గు గనులు ఏర్పాటు అన్నారు..ఇలా మరెన్నో కార్మికుల హక్కులు కాల రాస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా మే 20 తారీకున దేశవ్యాప్త సమ్మెలో అందరు పాల్గొనాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అన్ని యూనియన్లకు సంబంధించిన ఆఫీస్ బేరర్స్, ఏ ఎల్ పి పిట్ సెక్రటరీ గంగాధర్ , ఓసిపి టు ఫిట్ సెక్రెటరీ వెంకట్ స్వామి , బేస్ వర్క్ షాప్ పిట్ సెక్రటరీ ఏ పోశం . జి ఎం చర్చల కమిటీ ప్రతినిధులు, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్, సేఫ్టీ మరియు వర్క్ కమిటీ మెంబర్స్, మరియు నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేసిన ప్రతి ఒక్క కార్మికునికి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు..

# మే 20న జరిగే సమ్మెను భారతీయ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్) వ్యతికిస్తోంది
## – రెండు లేబర్ కోడ్లను సవరించాలని బిఎంస్ కోరుతోంది

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్**
భారతదేశంలోని కొన్ని కార్మిక సంఘాలు మే 20న దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహించాలని నిర్ణయించాయి. ఈ సమ్మెలో భారతీయ మజ్దూర్ సంఘ్ పాల్గొనడములేదనీ బి ఎం ఎస్ జిల్లా కార్యదర్శి త్రిదండపాని శ్రీనివాస్ తెలిపారు. బి ఎం ఎస్ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు ఆయన బిఎంఎస్ విధానాలను స్పష్టం చేశారు. 2019 మరియు 2020 సంవత్సరాల్లో దేశంలో అమలులో ఉన్న 29 కార్మిక చట్టాల స్థానంలో కేంద్ర ప్రభుత్వం 04 కొత్త కార్మిక చట్టాలను( కోడ్స్) గా రూపొందించింది. దీని కింద 29 కార్మిక చట్టాలను నాలుగు కొత్త కార్మిక చట్టాలలో చేర్చి, ఈ క్రింది విధంగా పేరు పెట్టారు. 1) వేజ్ కోడ్ 2019, 2) సామాజిక భద్రత కోడ్ 2020, 3) వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ 2020, 4) పారిశ్రామిక సంబంధాల కోడ్ 2020భారతీయ మజ్దూర్ సంఘ్ రెండు కోడ్స లను కార్మికుల సంక్షేమం దృష్ట్యా స్వాగతించింది. "వేజ్ కోడ్ 2019 " మరియు "సామాజిక భద్రత కోడ్ 2020" లు ఒక చారిత్రాత్మక కోడ్స్ గా బిఎంఎస్ భావిస్తున్నది. వేతన చట్టం ప్రకారం కేంద్ర ప్రభుత్వ కనీస వేతనం" నేషనల్ ఫ్లోర్ మినిమం వేజ్ ను " డిసైడ్ చేస్తుంది మరియు అన్ని రాష్ట్రాలలో "నేషనల్ ఫ్లోర్ మినిమం వేజ్ " కు సమానమైన లేదా అంతకంటే ఎక్కువ కనీస వేతనాలను నిర్ణయించే హక్కు రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వబడింది. ఈ కోడ్ లో ప్రతి 5 సంవత్సరాలకు ఒకసారి కనీస వేతనాన్ని పెంచాలని కూడా ప్రస్తావించబడింది. గతంలో, నోటిఫైడ్ షెడ్యూల్ ఉపాధిలో పనిచేసే కార్మికులకు మాత్రమే కనీస వేతనాలు పొందే అర్హత ఉండేది, ఇప్పుడు ఏ కార్మికుడైనా కనీస వేతనాలు పొందేందుకు అర్హులు అవుతారు. అన్ని షెడ్యూల్స్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ల కు కంపల్సరీగా కరువు భత్యం )ను చెల్లించాలి అని నిర్దేశించడమైనది. ప్రత్యుతం కేంద్ర ప్రభుత్వం ఆధీనం లో ఉన్న పరిశ్రమలలో మినిమం వేజ్ 18,000/- పొందుతున్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనం లో వున్న కార్మికులకు కేవలం 12,000/- పొందుతున్నారు. కొత్త చట్టం ప్రకారం ఈ వ్యత్యాసాలు ఉండవు. ఎవరు ఎక్కడ పనిచేసిన ఒకే జీతం తీసుకుంటారు. అదేవిధంగా, సామాజిక భద్రత కోడ్ 2020 కింద, గిగ్, ప్లాట్‌ఫామ్ మరియు సెల్ఫ్ ఎంప్లాయిడ్ కార్మికులకు కూడా మొట్ట మొదటిసారిగా సామాజిక భద్రత కల్పించబడింది. ప్రస్తుతం మన దేశం లో కేవలం 3.5 కోట్ల మంది కార్మికులు మాత్రమే బెనిఫిట్స్ మరియు కేవలం 8 కోట్ల మంది కార్మికులు మాత్రేమే ఈపీఎఫ్ బెనిఫిట్స్ పొందుతున్నారు. సామాజిక భద్రత కోడ్ ద్వారా రాబోవు కాలంలో చాలా మంది కార్మికులకు బెనిఫిట్స్ వర్తిస్తాయి. కార్మికుడు అనారోగ్యంతో లేదా ప్రమాదంలో చిక్కుకుంటే, ఆసుపత్రి ద్వారా ఆ ఉద్యోగికి సంస్థ నిర్ణయించిన ప్రకారం చికిత్స ఇవ్వబడును. ఇప్పుడు, ఈ కొత్త కోడ్ ప్రకారం, నిర్దేశించిన సహకారం సంస్థ కాంట్రిబ్యూషన్ జమ చేయకపోయినా, కార్మికుడు అనారోగ్యం లేదా ప్రమాదంలో చిక్కుకుంటే, అతనికి మొత్తం చికిత్సను %జూ×జ% ఆసుపత్రి ద్వారా ఇవ్వబడును.
పైన పేర్కొన్న కారణాల వల్ల, భారతీయ మజ్దూర్ సంఘ్ పైన పేర్కొన్న రెండును స్వాగతించింది మరియు బీఎంఎస్ చేసిన అభ్యంతరాలను మరియు సంబధిత భాగస్వాములతో కూడా చర్చలు పూర్తి చేసి అందరి సూచనలను పరిగణనలోకి తీసుకొని మిగిలిన రెండు లేబర్ కోడ్స్ 1) ఐఆర్ కోడ్ మరియు 2) ఆక్యుపేషనల్ సేఫ్టీ హెల్త్ అండ్ వర్కింగ్ కండిషన్ కోడ్ 2020" ల ను అమలు చేయాలి అని ప్రభుత్వానికి సూచించింది. కొన్ని కార్మిక సంఘాలు దీనిని అవకాశంగా తీసుకుని రాజకీయ ప్రయోజనం పొందాలని కోరుకుంటున్నాయి మరియు కార్మికులను తప్పుదారి పట్టించి 20 మే 2025న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చారు. 20 మే 2025న తలపెట్టిన ఈ దేశవ్యాప్త సమ్మె పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనది, కార్మికుల ప్రయోజనం కోసం మాత్రం కాదు. కావున భారతీయ మజ్దూర్ సంఘ్ ఈ సమ్మెకు గట్టిగా వ్యతిరేకిస్తున్నది మరియు మే 20, 2025న జరిగే అలాంటి సమ్మెలో బి ఎం ఎస్ అనుబంధ యూనియన్లకు పాల్గొనవద్దని విజ్ఞప్తి చేస్తోంది. భారతీయ మజ్దూర్ సంఘ్ ఐయ్యార్ కోడ్ మరియు ఆక్యుపేషనల్ సేఫ్టీ అండ్ హెల్త్ కోడ్ 2020లో సవరణ పనిని త్వరగా పూర్తి చేయాలని భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తోందనీ ఆయన పేర్కొన్నారు.

## ఎన్ టి పి సి గ్రీన్ ఎనర్జీ బోర్డులోకి ముగ్గురు స్వతంత్ర డైరెక్టర్ లు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి లిమిటెడ్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ అయిన ఎన్ టి పి స గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ భారత ప్రభుత్వ విద్యుత్ మంత్రిత్వ శాఖ నుండి వచ్చిన ఉత్తర్వులను అనుసరించి, దాని బోర్డుకు ముగ్గురు కొత్త స్వతంత్ర డైరెక్టర్లను నియమిస్తున్నట్లు ప్రకటించింది. ఈ నియామకాలు - మే 14, 2025 నుండి అమలులోకి వస్తాయి - నోటిఫికేషన్ తేదీ (మే 8, 2025) నుండి మూడు సంవత్సరాల పాటు లేదా తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు, ఏది ముందుగా వస్తే అది వర్తిస్తుందని కంపెనీ బుధవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది. కొత్తగా నియమితులైన స్వతంత్ర డైరెక్టర్లు సి ఏ దీపక్ బాబు, బ్రజేష్ కుమార్ సింగ్ (బ్రజేష్ రామన్ అని కూడా పిలుస్తారు), మరియు ఫాల్గుణి పాత్ర.డైరెక్టర్ ప్రొఫైల్స్.. దీపక్ బాబు నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం కలిగిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియాలో ఫెలో సభ్యుడు. మొరాదాబాద్‌లోని మెస్సర్స్ దీపక్ బాబు-అసోసియేట్స్‌లో సీనియర్ భాగస్వామి అయిన ఆయన రోహిల్‌ఖండ్ విశ్వవిద్యాలయం నుండి వాణిజ్యంలో మాస్టర్స్ డిగ్రీని పొందారు మరియు ఫైనాన్స్, అకౌంటింగ్ మరియు టాక్సేషన్‌లో లోతైన నైపుణ్యాన్ని కలిగి ఉన్నారు. బ్రజేష్ కుమార్ సింగ్ రాజకీయ శాస్త్రంలో డిగ్రీని కలిగి ఉన్నారు మరియు మానవీయ శాస్త్రాలు, సామాజిక సేవలు మరియు కార్పొరేట్ సామాజిక బాధ్యత రంగాలలో 30 సంవత్సరాలకు పైగా అనుభవాన్ని కలిగి ఉన్నారు. సామాజిక సమానత్వం మరియు మానవతా అభివృద్ధి పట్ల ఆయన నిబద్ధతకు ప్రసిద్ధి చెందారు. ఫాల్గుణి పాత్ర , తన కెరీర్‌ను సమాజ అభివృద్ధి, సామాజిక సాధికారత మరియు సమ్మిళిత వృద్ధి చుట్టూ నిర్మించుకున్నారు. ఆమె వ్యాపారం మరియు సామాజిక అభివృద్ధి యొక్క కూడలిలో విస్తృతంగా పనిచేశారు, వ్యూహాత్మక సామాజిక ప్రభావ కార్యక్రమాలకు దోహదపడ్డారు. కొత్తగా నియమితులైన డైరెక్టర్లలో ఎవరికీ కంపెనీలో ఎటువంటి వాటాలు లేవని, వారు ప్రస్తుత బోర్డు సభ్యులకు సంబంధించినవారు కాదని ఎన్జీఎల్ ధృవీకరించింది. అదనంగా, ఈ ముగ్గురినీ సెబీ లేదా ఏదైనా నియంత్రణ అధికారం డైరెక్టర్ పదవులను నిర్వహించకుండా నిషేధించలేదని ధృవీకరించబడింది. ఈ నియామకాలను ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ పాలనను బలోపేతం చేయడానికి, భారతదేశం యొక్క గ్రీన్ ఎనర్జీ పరివర్తనలో దాని విస్తరిస్తున్న పాత్రకు అనుగుణంగా మార్చడానికి ఒక అడుగుగా భావిస్తున్నారు.

## భూగర్భ డ్రైనేజీ ఉపరితల కాలువలను మరమ్మత్తుల కోసం ప్రతిపాదనలు సమర్పించండి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ ( ఎఫ్ ఎ సి ) , అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) అరుణ శ్రీ గురువారం నగరంలోని వివిధ ప్రాంతాలను సందర్శించి పలు సమస్యలు , అభివృద్ధి పనులు పరిశీలించారు. రామగుండం పట్టణ ప్రదాన రహదారి లో తరచుగా నీళ్ళు నిలిచిపోతున్న ఉపరితల కాలువను పరిశీలించారు. ఈ కాలువ స్థానంలో మాస్టర్ ప్లాన్ కు లోబడి కొత్త కాలువ నిర్మించడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు . ప్రక్కన నివాసితుల సౌకర్యార్థం వేరుగా భూగర్భ మురుగు నీటి కాలువ నిర్మించడానికి ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. రామగుండం లో నిరుపయోగంగా ఉన్న సీనియర్ సిటిజన్ హాల్ భవనం పరిశీలించి యుద్ద ప్రాతిపదికన శుభ్రం చేసి దాన్ని ఉపయోగంలోకి తీసుకురావల్సిందిగా అధికారులను ఆదేశించారు. అనంతరం రామగుండం , మల్కాపూర్ లలో సీవరేజ్ ట్రీట్ మెంట్ ప్లాంట్ నిర్మాణ పనులను పరిశీలించారు. అవసరానికి తగ్గట్లుగా అప్ గ్రేడ్ చేయడానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంట నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ వెంకట స్వామి , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ విభాగం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ దేవేందర్ , ఎ ఇ మౌనిక , నగర పాలక సంస్థ సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## ఒకరి ముందు చూపు ఒకరి జీవితంలో వెలుగు
### – మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి




**రామగిరి (పెద్దపల్లి జిల్లా) మే 15 అక్షరం న్యూస్:**
ఒకరి ముందుచూపు ఒకరి జీవితంలో వెలుగునిస్తుందని దానికి నిదర్శనమే వేముల జయలక్ష్మి రవిశంకర్ ల నిర్ణయమే అని మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణ రెడ్డి అన్నారు. వివరాల్లోకి వెళితే రామగిరి మండలం సెంటినరికాలనీ లో నివాసం ఉంటున్న వేముల జయలక్ష్మి రవిశంకర్ ల కుమారుడు వసంత కుమార్ మరణించగా పుట్టెడు దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులంతా కలిసి తీసుకొన్న ఒక గొప్ప నిర్ణయం తమ కుమారుడు వసంత కుమార్ కళ్ళు దానం చేయాలనే ఆలోచన వచ్చిన వెంటనే లయన్స్ క్లబ్ డైరెక్టర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి తెలుపక వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి సహకారంతో టెక్నీషియన్ పిలిపించి కళ్ళను సేకరించి ఇద్దరు అంధులకు చూపునివ్వడానికి కారణమయ్యారని, గురువారం సదాశయ ఫౌండేషన్, లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదాన సంస్కరణ సభ ఏర్పాటు చేసి సభ్యులకు కృతజ్ఞతలు తెలిపి, నేత్ర దానం నుంచి అవగాహన కల్పిస్తూ, కుటుంబ సభ్యులకు తెలిపి నేత్రదాన ప్రశంస పత్రం, జ్ఞాపికను మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ సభ్యులు నూక రమేష్ , సమ్మయ్య అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధువులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు..

## ఎమ్మెల్యే విజ్జన్న యువసేన ఆధ్వర్యంలో బియ్యం వితరణ



**ఓదెల/ పెద్దపల్లి మే 15 (అక్షరం న్యూస్)**
ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు యువసేన వ్యవస్థాపకుడు అల్లం వినోద్ ఆధ్వర్యంలో మండలంలోని గూడెం గ్రామానికి చెందిన తిప్పారపు రాజేశ్వరి కూతురు సరళ వివాహానికి 100 కిలోల బియ్యం ఆర్థిక సాయం అందించారు ఈ సందర్భంగా యువసేన వ్యవస్థాపకుడు అల్లం వినోద్ రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే విజ్జన్న పై అభిమానం తో నియోజకవర్గం వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేంధుకు సిద్ధం గా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు చిట్ల రామ్, పెద్దపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తిప్పారపు ప్రభాకర్, కర్ర శ్రీధర్, కంకర కుమారస్వామి, ఉప్పుల ప్రశాంత్, తిప్పారపు అభిలాష్, చేల్పూరి ఐలయ్య, ప్రశాంత్, మణి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 18న జవహర్ స్టేడియంలో జరిగే జాబ్ మేళాకు నిరుద్యోగ యువత తరలిరండి.. ఎమ్మెల్యే పిలుపు



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖనిలోని జనహారపరల్ స్టేడియంలో ఈనెల 18న సింగరేణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్న "మెగా జాబ్ మేళా"కి సంబంధించిన వివరాలు గురువారం రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ అధికారికంగా విడుదల చేశారు. ఈ కార్యక్రమం నోబెల్ ఎడ్యుకేషనల్ ఎంప్లాయ్మెంట్ అసోసియేషన్ మరియు సింగరేణీ కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ మేళాలో 100కి పైగా ప్రఖ్యాత సంస్థలు పాల్గొంటుండగా, సుమారు 3000కి పైగా ఖాళీ ఉద్యోగాల భర్తీకి అవకాశాలు కల్పించబడుతున్నాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. 10వ తరగతి నుంచి డిగ్రీ, ఇంజినీరింగ్, డిప్లొమా, ఐటీఐ తదితర అర్హతలు కలిగిన నిరుద్యోగ యువత ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, తమ భవిష్యత్తు బలోపేతానికి ఈ జాబ్ మేళా వేదిక కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. అంతేగాక, జిల్లా, మండల స్థాయిల నుండి వేలాది మంది యువత పాల్గొననున్న ఈ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, అన్ని వర్గాల నిరుద్యోగులు తమ బయో డేటా, అర్హత సర్టిఫికెట్లు మరియు ఆధార్ కార్డు వంటి అవసరమైన పత్రాలతో తప్పనిసరిగా హాజరుకావాలన్నారు. మరింత సమాచారం కోసం హెల్ప్ లైన్ నంబర్లు 9491144252, 9948377353ను సంప్రదించాలని సూచించారు.

## రామగుండం రైల్వే కాంట్రాక్టు కార్మికుల కు జి ఓ ప్రకారంగా వేతనాలు, బోనస్ వర్తింపచేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం కి వినతి పత్రం.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
రామగుండం రైల్వే డిపోకు వచ్చిన సౌత్ సెంట్రల్ రైల్వే డిఆర్ఎం కి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం తెలంగాణ క్యాజువల్ కాంటాక్ట్ అండ్ ఆల్ హమాలి వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. అన్ని విభాగాల కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ 8.33శాతం వర్తింపచేయాలని పేస్లిప్స్ ఇవ్వాలని, స్టేషన్ హౌస్ కింగ్ కాలనీ హౌస్ కీపింగ్ మరియు రన్నింగ్ రూమ్ కాంటాక్ట్ కార్మికులకు నెలకు 6 వేల నుండి 7వేలు మాత్రమే చెల్లిస్తున్నారని ఏప్రిల్ నుండి పెరిగిన వీడిఏ ప్రకారంగా వేతనాలు స్కిల్ రూ.760/ సెమీ స్కిల్ రూ632/ , అన్ స్కిల్ రూ.541/ చెల్లించేలా తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అలాగే %జడఔ% హౌస్ కీపింగ్ కార్మికులకు నెలకు 12 మరియు 15 పది దినాలు మాత్రమే కల్పిస్తున్నారని నెలకు 26 రోజులు పలి దినాలు కల్పించాలని వినతి పత్రంలో జరిగింది. %+ూ% చెల్లించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి ఎం రామాచారి ఉపాధ్యక్షులు ఎన్ బిక్షపతి రైల్వే కాంట్రాక్టు కార్మికుల యూనియన్ నాయకులు జ్యోతి పద్మ పాల్గొన్నారు.

# నగరంలో 58 కోట్ల 43 లక్షల విలువ గల అభివృద్ధి పనులు పూర్తి చేశాం

**..... రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**నగరంలో డార్క్ స్పాట్ లేకుండా 352 నూతన విద్యుత్ స్తంభాల ఏర్పాటు**

**కార్పోరేషన్ పరిధిలో 45 కోట్లతో నూతన సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణం**

**పారిశుధ్య నిర్వహణ మెరుగుపరిచేలా నూతన వాహనాలు పరికరాల కొనుగోలు**

**రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేషన్ అభివృద్ధి పనుల పై పత్రికా ప్రకటన విడుదల చేసిన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మే -15: అక్షరం న్యూస్**
గత సంవత్సర కాలం రామగుండం నగరంలో ఖ58 కోట్ల 43 లక్షల విలువగల అభివృద్ధి పనులను పూర్తి చేయడం జరిగిందని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు ఖజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఖ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖ15వ ఆర్థిక సంఘం ద్వారా 9 కోట్ల 64 లక్షల రూపాయలు, ఎల్.ఆర్.ఎస్ ఇంట్రెస్ట్ ఫండ్స్ క్రింద 84 లక్షల రూపాయలు, 14వ ఆర్థిక సంఘం క్రింద 50 లక్షల రూపాయలు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి క్రింద 45 కోట్ల రూపాయలు, ప్రత్యేక అభివృద్ధి కింద కోటి 84 లక్షల రూపాయలు, వరద సహాయ నిధుల కింద 65 లక్షల రూపాయల తో వివిధ అభివృద్ధి పనులఖ పూర్తి చేసామని అన్నారు. నగరంలో డార్క్ స్పాట్ లేకుండా విద్యుత్ స్తంభాల ఏర్పాటుకు ప్రాధాన్యత కల్పించామని అన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని, చాలా రోజులుగా పెండింగ్ లో ఉన్న సిసి రోడ్లు నూతన డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేశామని , మెరుగ్గా పారిశుధ్య నిర్వహణ చేసేందుకు పకడ్బందీ చర్యలు తీసుకున్నామని అన్నారు. ఖ15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగించి 80 లక్షల రూపాయలతో 8 ట్రాక్టర్లు, 65 లక్షల 50 వేల రూపాయలతో 8 ట్రాలీలు, 47 లక్షల రూపాయలతో 5 ట్రాక్టర్ విత్ ట్రాలీలను, 76 లక్షల రూపాయలతో 2 జేసిబీ లను మెరుగ్గా పారిశుధ్యం నిర్వహించేందుకు కొనుగోలు చేశామని తెలిపారు. పారిశుధ్య సిబ్బందికి అవసరమైన భద్రత సామాగ్రి కోసం 4 లక్షల 50 వేలు ఖర్చు చేశామనిఖ అన్నారు. 83 లక్షల రూపాయలతో డ్రై రిసోర్స్ కేంద్రం, 5 ఇంక్లైన్ కాలనీ వద్ద కోటి 43 లక్షల రూపాయలతో అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులు పూర్తి చేశామనిఖ కలెక్టర్ తెలిపారు. 4 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రామగుండం నగరంలో నీటి సరఫరా కనెక్షన్స్ అవసరమైన డిస్ట్రిబ్యూషన్ పైప్ లైన్ఖ వేయడం వంటి పనులు పూర్తి చేశామని అన్నారు. రామగుండం నగరంలో డార్క్ స్పాట్ ఉండకుండా ఎల్ఆర్ఎస్ వడ్డీ సొమ్మును వినియోగించి ఖ20 లక్షల రూపాయలతో స్ట్రీట్ లైట్స్, 25 లక్షల రూపాయలతో 400 ఎల్ఈడి లైట్స్, 36 లక్షల రూపాయలతో విద్యుత్ స్తంభాల తరలింపు పనులు చేపట్టి పూర్తి చేశామనిఖ అన్నారు. నగరంలో 352 నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసి డార్క్ స్పాట్ లేకుండా చేశామని అన్నారు. తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (టి.యూ.ఎఫ్..డి.సి) ద్వారా 45 కోట్ల రూపాయలుఖ ఖర్చు చేసి నగరంలోని వివిధ డివిజన్ లలో అవసరమైన చోట సీసీ రోడ్డు మురికి కాల్వ నిర్మాణ పనులు పూర్తి చేశామని అన్నారు. ప్రత్యేక అభివృద్ధి నిధుల ద్వారా కోటి 80 లక్షల రూపాయలతో సిసి రోడ్డు అండ్ గ్రౌండ్ డ్రైనేజ్, ఓపెన్ డ్రెయిన్ నిర్మాణ పనులఖ పూర్తి చేసామని అన్నారు. వరద సహాయక నిధుల నుంచి 65 లక్షల



రూపాయలు ఖర్చు చేసి మ్యాన్ హోల్స్ నఖ మరమ్మతు పనులు పూర్తి చేశామని అన్నారు. ఖగత సంవత్సర కాలంలో ప్రభుత్వం ఈ 58 కోట్ల 43 లక్షలు ఖర్చుచేసి అభివృద్ధి పనులు పూర్తి చేశామని,ఖ రాబోయే రోజులలో కూడా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కు మరిన్ని ఖర్చు చేసి, ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి మరియు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# జనగణనలో మున్నూరు కాపుల లెక్క పక్కా తేల్చాలి

## ముకాస రాష్ట్ర మాజీ అధ్యక్షులు కొండ దేవయ్య

**పెద్దపల్లి టౌన్ మే 15 అక్షరం న్యూస్**
కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా జనగణనతో పాటు చేపట్టబోయే కులగణనలో తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల లెక్క పక్కా తేల్చాలని మున్నూరు కాపు సంఘం రాష్ట్ర తాజా మాజీ అధ్యక్షులు కొండ దేవయ్య అన్నారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో దాదాపు 40 లక్షల వరకు ఉన్న మున్నూరు కాపు జనాభా ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగననలో తగ్గిందని ఆందోళన వ్యక్తం చేశారు.
కేంద్ర చేపట్టే కులగణనలో మున్నూరు కాపులు సర్వే సందర్భంగా వారి పేర్ల చివరన పటేల్ అని తప్పకుండా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు ఇప్పటి వరకు మన సంఘంలో కొందరు మున్నూరు కాపులు కానీ వారు కూడా పదవుల్లో ఉండి పెత్తనం చెలాయిస్తున్నారని ఇక అలా జరగకుండా కేవలం మున్నూరు కాపుల బలాన్ని చాటాలని అన్నారు ఏపార్టీలు అధికారంలో ఉన్నా మున్నూరు కాపులకు




అన్యాయమే జరుగుతోందని అసంతృప్తి వ్యక్తం చేశారు రాష్ట్రంలో ఏర్పాటు చేసిన మున్నూరు కాపు కార్పోరేషన్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ప్రతి జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు సంఘం భవనాల నిర్మాణానికి నిధులు ఇస్తూ 2 ఎకరాల చొప్పున స్థలం కేటాయించాలని కోరారు. మున్నూరు కాపుల రాజకీయంగా ఆర్థికంగా ఎదగాలంటే మన బలం సత్తా చాటాలని అవసరముందన్నారు. మన వాటాను దక్కించుకోవడానికి గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అవగాహణ సమావేశాలు నిర్వహిస్తామని తెలిపారు ఇందులో భాగంగా గ్రామ స్థాయిలో సంఘం అధ్యక్ష కార్యదర్శులకు ఓటు హక్కు కల్పించి రాష్ట్ర స్థాయిలో ప్రజాస్వామ్య బద్దంగా ఓట్ల ద్వారా రాష్ట్ర కమిటీ నియామకానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పెంట రాజేష్ నాయకులు తూముల శ్రీనివాస్ కొప్పుల మహేష్ కందుకూరి అంజయ్య దండె వెంకటేశ్వర్లు, దొడ్ల మహేందర్ సాయి, బైరెడ్డి సాగర్ ఆకుల సాంబ జొన్నల రవి ఆకుల రాజిరెడ్డి ఆడప లక్ష్మన్ బత్తుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## ...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి తనిఖీ పరిశీలించిన జిల్లా కలెక్టర్

**పెద్దపల్లి, ప్రతినిధి మే-15 అక్షరం న్యూస్**
ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించాలని ఖజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఖ అన్నారు. గురువారం ఖజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షఖ పెద్దపల్లి జిల్లా ఆసుపత్రిని తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ హబ్, ఆయుర్వేద హెూమియో సెంటర్, ఆయుష్మాన్ భారత్ వెల్ నెస్ సెంటర్, మాతా శిశు ఆసుపత్రిలో ఉన్న డెంటల్ సెంటర్, కంటి విభాగం, గర్భిణీ మహిళల వార్డు, ల్యాబ్, ఆరోగ్య మహిళా కౌంటర్ ల, 2డి ఎకో రూం, వివిధ ఓపి రూమ్ లను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఖజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ఖ డయాగ్నొస్టిక్ హబ్ వద్ద అన్ని రకాల వైద్య పరీక్షలు తప్పనిసరిగా జరగాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పేషెంట్ సంఖ్య పెరగాలని, దీనికి జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి స్థాయిలో సహకారం అందిస్తామని అన్నారు. మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని అన్నారు. ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులు కూర్చునే విధంగా అధికంగా కుర్చీలు వేయాలని, ఓపి రూమ్ వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పెంచాలని కలెక్టర్ సూచించారు.




ఆసుపత్రిలో రోగులు వీక్షించేందుకు వీలుగా 2,3 ప్రదేశాలలో టీవీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. నూతనంగా ఆసుపత్రికి వచ్చిన ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్ జిల్లా కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్,ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

# మూగజీవాల మృతితో చెలించిన ఎమ్మెల్యే తక్షణ సాయం 21500



**ఓదెల/ పెద్దపల్లి మే 15 (అక్షరం న్యూస్)**
అకాల వర్షం మరియు ఈదురు గాలుల కారణంగా కరెంటు వైర్లు తెగి 25 మూగజీవా లు చనిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వెంటనే చలించి ఆర్థిక సాయం కింద 21500 బాధిత కుటుంబానికి అందించి భరోసా కల్పించారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని మడక గ్రామానికి చెందిన రాజ కొమరయ్యకు సంబంధించిన మూగజీవాలు కరెంటు వైర్లు తెగి మృత్యువాత పడ్డ విషయం తెలిసిందే ఈ విషయం తెలుసుకొని గురువారం ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు మడక గ్రామానికి చేరుకొని కొమురయ్య ను పరామర్శించి తక్షణ సాయం కింద 21 500 ఆర్థిక సాయం అందించారు అదేవిధంగా విద్యుత్ అధికారులు మరియు రెవెన్యూ అధికారులతో మాట్లాడి నష్టపరిహారం అంది విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అదేవిధంగా బాధితునికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని అధికారులకు సూచించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గొర్రెల పెంపకం పై ఆధారపడి జీవనం కొనసాగిస్తున్న కుటుంబం ఈ ప్రమాదం వల్ల ఎంతో నష్టపోయిందన్నారు. ఈ కుటుంబానికి తాము అండగా ఉంటామని చెప్పారు. సిఎండి మరియు విద్యుత్ శాఖ ఉన్నతాధికారులతో మాట్లాడి అవసరమైన సహకారాన్ని బాధిత కుటుంబానికి అందించాలని ఆదేశించారు, దీనికి వారు సానుకూలంగా స్పందించారని చెప్పారు. ప్రభుత్వ పరంగా కూడా సహాయాన్ని అందిస్తామన్నారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి బాధిత కుటుంబాన్ని ఆదుకుంటామని అన్నారు ఆర్థికంగా నష్టపోయామని ఆధర్య పడవద్దని అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎ.డి.ఈ మధుకర్ , ఎ.ఈ మోహన్ నాయక్ , స్థానిక తహసిల్దార్,జె సునిత సి.ఐ సుబ్బా రెడ్డి మరియు సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి. నాయకులు చీకట్ల మొండయ్య గోపు నారాయణరెడ్డి చొప్పరి రాజయ్య



రాజేశం నోముల సాగర్ రెడ్డి మడక గ్రామ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ అండ్ ఆర్ సైట్ వరదనీరుతో బ్రిడ్జికి పొంచి ఉన్న ప్రమాదం

**-బ్రిడ్జిని,డ్రైన్ ను నిర్మించండి...**

**-మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పల్లె ప్రతిమ-పీవీరావు**



**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మార్చ్ 15 అక్షరం న్యూస్:**
ఆర్ఆండ్ఆర్ సైట్ వరదనీరుతో బ్రిడ్జి కూలిపోయే ప్రమాదం/పంటలు కొట్టుకుపోయే ప్రమాదం ఉందని మంథని ఆర్డీఓ కాసబోయిన సురేష్ కు గురువారం రత్నాపూర్ మాజీ సర్పంచ్, మాజీ ఎంపీటీసీ పల్లె ప్రతిమ-పీవీరావు వినతి పత్రం అందించారు. ఆర్జీ-3 డివిజన్ రత్నాపూర్ గ్రామ పంచాయితీ పరిధిలో సింగరేణి సంస్థ లద్నాపూర్ భూనిర్వాసితుల కొరకు ఆర్ఆండ్ఆర్ సైట్ ఏర్పాటు చేసారు. పాత ఆర్అండ్ఆర్ సైట్లో 660 ప్లాట్లు, కొత్త ఆర్అండ్ఆర్ సైట్లో 600 ప్లాట్లు(ఇండ్ల స్థలాలు) ఇచ్చారని ఆమె తెలిపారు.. ఈ గృహాలకు సంబంధించిన వృదా నీటితో పాటు, రామగిరి ఖిల్లా నుండి వచ్చే వరదనీరు, సెంటినరికాలనీ సిటూ, రాంనగర్ ప్రాంతంలోని గృహాల/క్వార్టర్ల నీరు రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల ప్రాంతంలోకి చేరుతుంది. దీని కోసం సింగరేణి రూ.88 లక్షలతో సుమారు 0.22 గుంటల భూసేకరణ చేసి 650 మీటర్ల పొడుగు 12 మీటర్ల వెడల్పుతో మట్టి కాలువ తవ్వుతుంది. ఈ కాలువ ప్రభుత్వ పాఠశాల వరకు నిర్మిస్తున్నారు. ఈ నీరంతా ఒకేసారి రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాల - ఎంఈవో కార్యాలయం మధ్య నుండి రత్నాపూర్ రహదారి పాత(ఓల్డ్) బ్రిడ్జి కింద నుండి పోతుంది. గత 40 సంవత్సరాల క్రితం బండరాయితో కట్టిన ఈ బ్రిడ్జి ఒకేసారి వచ్చే వరదనీరు, మురికి నీరు వేగంకు కూలిపోయే పరిస్థితి ఉంది. అదే విధంగా ఈ బ్రిడ్జి నుండి సుమారు 1 కిలోమీటర్ వరకు ఉన్న వాగులోకి ఈ నీరు చేరుతే, పోలాలు కోట్టుకుపోయే ప్రమాదం ఉంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని వరదనీరుకు కూలిపోయే బ్రిడ్జిను తిరిగి నిర్మించడంతో పాటు/ వాగును వెడల్పు చేసి, సిమెంట్ డ్రైనేజీ నిర్మించాలనీ ఆమె కోరారు.

## ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలి ....జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**ప్రస్తుత సంవత్సరం మరో 2500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ విస్తరించాలి**

**సెప్టెంబర్ చివరి నాటికి జిల్లాలో 1500 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ విస్తరణ పూర్తి కావాలి**

**ప్రతి క్లస్టర్ పరిధిలో నిర్దేశిత లక్ష్యం మేరకు ఆయిల్ ఫామ్ సాగు విస్తరణ**

**ఆయిల్ ఫామ్ సాగు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి, ప్రతినిధి మే -15: అక్షరం న్యూస్**
ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యాలను ప్రణాళిక బద్ధంగా చేరుకోవాలని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఆయిల్ ఫామ్ లక్ష్యాల పై లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఆయిల్ ఫామ్ పంటకు కోతుల బెడద ఉండదని, వరదలు వచ్చినా సమస్య ఉండదని, 4 సంవత్సరాల వరకు అంతర్ పంటల ద్వారా ఆదాయం వస్తుందని, తర్వాత ఎకరానికి అధిక లాభాలు వస్తాయని అన్నారు. క్లస్టర్ పరిధిలో ఉన్న పెద్ద రైతులను ముందుగా సంప్రదించి వారికి ఉన్న భూమిలో కొంత భాగంలో ఆయిల్ ఫామ్ పంట సాగు జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు.
2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

జిల్లాలో ఇప్పటివరకు 1300 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరణకు రైతులను గుర్తించామని, 750 ఎకరాల రైతులు ఆయిల్ ఫామ్ మొక్కలకు సంబంధించిన డీడీలు కూడా చెల్లించారని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత సంవత్సరం ఆయిల్ పామ్ సాగుకు అనుకూలంగా డీడీలు తీసిన రైతులు వచ్చే వానాకాలం ఇతర పంటలు వేయకుండా జాగ్రత్త వహించాలని, ఆ రైతుల పోలాలో ఆయిల్ పామ్ మొక్కలు నాటేలా చర్యలు



తీసుకోవాలని, రైతుల దగ్గర నుంచి డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటుకు కూడా డీడీలు స్వీకరించి చర్యలు చేపట్టాలని అన్నారు.సెప్టెంబర్ నెలాఖరు వరకు జిల్లాలో 1500 ఎకరాలలో ఆయిల్ సాగు విస్తరణ జరిగేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, ఆయిల్ పామ్ కంపెనీ సీఈఓ శేషు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయం, పెద్దపల్లి చే జారీ చేయనైనది.

## ధైర్య సైనికులు కల్నల్ సోఫియా ఖురేషిని అవమానించిన..

**మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షాను**

**మంత్రివర్గం నుండి తొలగించి, వెంటనే అరెస్టు చేయాలి..**

**కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్**



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 15 వైరా (అక్షరంన్యూస్)**
ధైర్య సైనికులు కల్నల్ సోఫియా ఖురేషిని అవమానించినందుకు మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షా సిగ్గుపడాలి! ఒక మహిళను - ఆర్మీ హీరోను ఉద్దేశించి మాట్లాడే మర్యాద లేదు. ఎంపీ ప్రభుత్వం ఆయనను మంత్రివర్గం నుండి తొలగించి వెంటనే అరెస్టు చేయాలి! ఆయన నమ్మే దేవుడు ఆయనకు మంచి బుద్ధిని ప్రసాదించాలని కాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్ అన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లలో అర్హులకు అన్యాయం..

**కాంగ్రెస్ నేతలకే ఇందిరమ్మ ఇండ్లు..**

**బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు**



**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 15 /వైరా ( అక్షరంన్యూస్ )**
కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలో భాగంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులకు కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేస్తోందని వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు విమర్శించారు. గురువారం ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపికలో కాంగ్రెస్ నేతలు, ఇందిరమ్మ కమిటి సభ్యులు ఏకపక్షంగా వ్యవహిస్తున్నారని అన్నారు. గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించకుండా ఇష్టానుసారంగా పేర్లను సిఫార్సు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నేతలు వారి అనుచరులకే, ఇదివరకే ఇండ్లు ఉన్న లబ్దిదారులను పథకానికి అర్హులుగా ఎంపిక చేస్తున్నారని ఆరోపించారు. అర్హులకు అన్యాయం చేస్తూ దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులను గుర్తించకుండా.. అన్యాయానికి పాల్పడితే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ది చెప్తామని అన్నారు. గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్దిదారులను గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకంలో కూడా సమగ్ర సర్వే నిర్వహించి అర్హులైన వారికి సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఇందులో ఏదైనా అవక తవకలకు పాల్పడితే బీఆర్ఎస్ పార్టీ నుంచి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

## మోడల్ స్కూల్ టీచర్లకు ఇంకా వేతనాలు అందక సతమతం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు 3, 000 మంది మోడల్ స్కూల్ టీచర్లకు ఏప్రిల్ నెల వేతనాలు ఇంకా అందకపోవడంతో ఇబ్బందుల గురవుతున్నారు. ప్రతి నెల ఏడో తేదీ లోపు వేతనాలు బ్యాంక్ అకౌంట్లో జమ అవుతుండగా ఈసారి ఈనెల 15 తేదీ వచ్చిన ఇంతవరకు బ్యాంక్ అకౌంట్లో జీతాలు జమ కాలేదు. దీంతో ప్రతి నెల చెల్లించాల్సిన బ్యాంకు ఈఎంఐలు చెల్లించలేక పోవడంతో అదనపు వడ్డీ సమస్య ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతేకాకుండా ప్రతినెలా తీసుకురావాల్సిన చిల్లర సామాన్లు ఇతరత్రా ఖర్చులకు డబ్బులు లేక సతమతమవుతున్నారు. నెలనెలా చిట్టీలు వేసే వారికి వేసవికాలంలో పిల్లలతో తీర్థయాత్రలు చేయాలనుకునే వారికి జీతాలు రాకపోవడంతో చేతిలో చిల్లి గవ్వలేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మోడల్ స్కూల్ టీచర్లకు వేతనాలు ఇవ్వాలని పలు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కోరుతున్నారు.

## వైరా నూతన ఎస్సై రామారావుని

**కలిసిన ప్రభుత్వ అధ్యాపకులు...**

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 15 /వైరా ( అక్షరంన్యూస్)**
వైరా పట్టణ నూతన ఎస్సైగా పదవి బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రామారావు ని గురువారం మర్యాదపూర్వకంగా కలిసినట్లు ప్రభుత్వ అధ్యాపకుల సంఘ నాయకులు డాక్టర్ కొప్పిశెట్టి సురేష్, మేదర వెంకట ముత్యం, కంచర్ల శ్రీకాంత్ తెలిపారు . వైరా పోలీస్స్టేషన్లో ఎస్సై పి రామారావుని కలిసి, స్వాగతం తెలియజేస్తూ పుష్పగుచ్చాన్ని అందించారు.వారికి శు భాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు మోటివేషన్ కల్పించడానికి సహకరించవలసిందిగా కోరగా, వారు సానుకూలంగా స్పందించి వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలకు విద్యార్థులకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.




## కేంద్రప్రభుత్వం మావోయిస్టుపార్టీతో శాంతి చర్చలు జరపాలి

**ప్రజాసంఘాలు, సింగరేణి కార్మికసంఘాల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ గోదావరిఖని**

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 15 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
గోదావరిఖని, చౌరస్తాలో ప్రజాసంఘాలు, సింగరేణి కార్తిక సంఘాల ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం శాంతిర్యాలీ నిర్వహించారు. కేంద్రప్రభుత్వం, మావోయిస్టుపార్టీతో,శాంతిచర్యలు జరపాలని ఛత్తీస్ ఘడ్ అటవీ ప్రాంతాలో అమలుచేస్తునా కగార్ ఆపరేషన్ ను నిలిపివేయాలని, కాల్పుల విరమణ కేంద్ర ప్రకటించాలని, ఉద్దేశంతో ఈశాంతి ర్యాలీ గోదావరిఖని లో చౌరస్తా నుండి రీగల్ షూ మార్ట్ సెంటర్ వరకు లక్ష్మీ నగర్ కూడలి తిరుగుతూ చౌరస్తా వరకు శాంతి ర్యాలీ జరిగిందిఆదివాసి ప్రాంతంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా 1జనవరి 2024 నుండి ప్రారంభించడం ఆపరేషన్ కగార్ తో ఇప్పటి వరకు 510 మంది ఆదివాసులు మావోయిస్టులు బూటకపు ఎన్ కౌంటర్ లు దాడులలో హత్యగా విభజించబడ్డారు. దేశవ్యాప్తంగా మేధావులు ప్రజాస్వామిక వాదులు వాదులు హక్కుల సంఘాలు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు జరిపాలనే డిమాండ్ మేరకు మొదటి మావోయిస్టులు మూడు లేఖల ద్వారా యూట్యూబ్ ఇంటర్వ్యూలో ద్వారా శాంతి చర్చలకు లేము సిద్ధమని ఆరు నెలల వరకు కాల్పుల విరమణ పాటిస్తున్నామని



ప్రకటించారు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ కేసీఆర్ కూడా శాంతి చర్చల జరగాలని కేంద్రానికి లేఖలు రాస్తామని అన్నారు వామపక్షాలు గత నెలలుగా శాంతి చర్చలు జరగాలని డిమాండ్ చేస్తున్నారు.

కానీ బిజెపి కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించలేదు ఈ దేశవ్యాప్తం శాంతి చర్చలకు వస్తున్న ప్రజల ప్రజాస్వామిక డిమాండ్ మేరకు తక్షణమే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ ప్రకటించి శాంతి చర్చలు మావోయిస్టు పార్టీలలో జరపాలని గోదావరిఖనిలో ప్రజా సంఘాలు సింగరేణి కార్మిక సంఘాలు ఈ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ఆదివాసుల పోరాట సంఘు ఐక్యవేదిక కరీంనగర్ జిల్లా మురిమడుగుల మల్లయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి పౌర హక్కుల సంఘం తెలంగాణ మాదన కుమారస్వామి, ఉప్పులేటి పర్వతాలు, గూడూరు లవన్ కుమార్, రత్నకుమార్, వేల్పుల కుమారస్వామి, ఎస్ సమ్మక్క, ఎస్.కె పహిముదా, లలిత, మహమ్మదీన్, రహీం, దుర్గం నగేష్, ముడిమడుగుల సురేష్, వై యాదయ్య, ఎం సురేష్, సిహెచ్ కృష్ణ కుమార్, ఐ కృష్ణ, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర అధ్యక్షుడు ఈ నరేష్, కే విశ్వనాథం, ఎస్ రవీందర్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జెఏఎస్ హెచ్ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన...

**టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు..**







**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 15 (అక్షరంన్యూస్)**
హైదరాబాద్: బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 12, ఎస్ ఎస్ ప్లాజా నందు నూతనంగా ఏర్పాటు చేసిన జెఏఎస్ హెచ్ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించి, మేనేజ్మెంట్ కు శుభాకాంక్షలు తెలిపి, వారి అభివృద్ధిని ఆకాంక్షించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు , డిసిసిబి డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

# నేడు పదవీ విరమణ చేయనున్న జస్టిస్ సంజీవ్ ఖన్నా.. నూతన సీజేఐగా జస్టిస్ గవాయ్





భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సంజీవ్ ఖన్నా నేడు పదవీ విరమణ చేయనున్నారు. డీవై చంద్రచూడ్ పదవీ విరమణతో ప్రస్తుత సీజేఐ సంజీవ్ ఖన్నా 2024 నవంబర్‌లో ప్రమాణస్వీకారం చేసిన విషయం తెలిసిందే. భారత 51వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆరు నెలలు మాత్రమే సేవలందించారు. నేటితో ఆయన పదవీ కాలం ముగిసింది. దీంతో భారత 52వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ గవాయ్ రేపు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.

పలు కీలక తీర్పుల్లో భాగస్వామి.. జస్టిస్ సంజీవ్ ఖన్నా.. న్యూఢిల్లీలో 1960, మే 14న జన్మించారు. ఢిల్లీ యూనివర్సిటీకి చెందిన క్యాంపస్ లా సెంటర్‌లో న్యాయశాస్త్రాన్ని చదివారు. ఢిల్లీ హైకోర్టులో 2005లో అదనపు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2006లో శాశ్వత జడ్జి అయ్యారు. 2019, జనవరి 18న సుప్రీంకోర్టు జడ్జిగా పదోన్నతి పొందారు. సుప్రీంకోర్టు జడ్జిగా ఆయన పలు ప్రముఖ తీర్పుల్లో భాగస్వామిగా ఉన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ (ఈవీఎం)ల వినియోగాన్ని ఆయన సమర్థిస్తూ.. అవి పూర్తి భద్రమైనవని, దాని వల్ల బోగస్ ఓట్లు, బూత్‌ల రిగ్గింగ్‌ను అరికట్టవచ్చునని పేర్కొన్నారు. అలాగే ఎలక్టోరల్ బాండ్లపై సంచలన తీర్పు ఇచ్చిన సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల ధర్మాసనంలో ఖన్నా కూడా ఉన్నారు. 370 అధికరణ రద్దును సమర్థిస్తూ తీర్పు ఇచ్చిన ధర్మాసనంలో కూడా ఆయన సభ్యుడే.

తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్..కాగా తదుపరి సీజేఐగా జస్టిస్ గవాయ్ పేరును సీజేఐ ఖన్నా ఏప్రిల్ 16న కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం.

పలు కీలక తీర్పులు..గవాయ్ పూర్తిపేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. 1960 నవంబర్ 24న మహారాష్ట్రలోని అమ్రావతిలో జన్మించిన జస్టిస్ గవాయ్.. 1985 మార్చి 16న బార్‌లో సభ్యుడిగా చేరారు. 2003 నవంబర్ 14న బాంబే హైకోర్టు అదనపు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. 2005 నవంబర్ 12న అదే హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అనేక చరిత్రాత్మక తీర్పులను వెలువరించిన సుప్రీంకోర్టుకు చెందిన పలు రాజ్యాంగ ధర్మాసనాలలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. పూర్వ జమ్మూ కశ్మీరు రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే రాజ్యాంగంలోని 370 అధికరణను రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని ఏకగ్రీవంగా సమర్థించిన ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో జస్టిస్ గవాయ్ కూడా ఉన్నారు. రాజకీయ పార్టీలకు నిధులను సమకూర్చే ఎన్నికల బాండ్ల పథకాన్ని రద్దు చేసిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ సభ్యుడిగా ఉన్నారు.రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేస్తూ కేంద్రం 2016లో తీసుకున్న నిర్ణయాన్ని 4:1 మెజారిటీతో ఆమోదించిన మరో ఐదుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ పాత్ర ఉంది. ఎస్సీల వర్గీకరణ చేపట్టేందుకు రాష్ట్రాలకు అధికారాలను అందచేస్తూ 6:1 మెజారిటీతో తీర్పును వెలువరించిన ఏడుగురు న్యాయమూర్తుల రాజ్యాంగ ధర్మాసనంలో కూడా జస్టిస్ గవాయ్ ఉన్నారు. జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఓ ముఖ్యమైన తీర్పును వెలువరిస్తూ 15 రోజుల ముందస్తు నోటీసు ఇవ్వకుండా ఏ ఆస్తినీ కూల్చరాదని ఆదేశిస్తూ దేశవ్యాప్తంగా మార్గదర్శకాలు జారీచేసింది. అడవులు, వన్యప్రాణులు, చెట్ల పరిరక్షణకు సంబంధించిన అంశాలను విచారించే ధర్మాసనాలకు

# ఇక నుంచి యాడ్స్.. ప్రైమ్ వినియోగదారులకు షాక్ ఇచ్చిన అమెజాన్




ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ఇండియాలోని తమ వినియోగదారులకు షాక్ ఇచ్చింది. జూన్ 17వ తేదీ నుంచి సినిమాలు మరియు టీవీ షోల మధ్యలో ప్రకటనలను ప్రసారం చేయనున్నట్లు అమెజాన్ అధికారికంగా ప్రకటించింది. ప్రకటనల ద్వారా వచ్చే ఆదాయంతో కంటెంట్‌పై మరింత పెట్టుబడి పెట్టాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. అయితే, ప్రకటనలు చూడటానికి ఇష్టపడని వినియోగదారుల కోసం ఒక ప్రత్యేకమైన యాడ్-ఫ్రీ ప్లాన్‌ను కూడా అమెజాన్ అందుబాటులోకి తీసుకురానుంది. ఈ యాడ్-ఫ్రీ ప్లాన్‌ను ఎంచుకోవడానికి వినియోగదారులు అదనంగా రుసుము చెల్లించాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో తెలియనున్నాయి.ప్రస్తుతానికి ఉన్న అమెజాన్ ప్రైమ్ మెంబర్‌షిప్ ధరలో ఎలాంటి మార్పు ఉండదని అమెజాన్ స్పష్టం చేసింది. ప్రకటనలతో కూడిన కంటెంట్‌ను చూడటానికి అభ్యంతరం లేనివారు ప్రస్తుత ప్లాన్‌తోనే కొనసాగవచ్చు. అయితే, ప్రకటనలు లేకుండా చూడాలనుకునేవారు అదనపు రుసుముతో కొత్త ప్లాన్‌కు మారాల్సి ఉంటుంది. ఈ కొత్త ప్లాన్ నెలవారీగా రూ. 129 లేదా ఏడాదికి రూ. 699 ఉండవచ్చని తెలుస్తోంది.భారతదేశంలోని ఓటీటీ మార్కెట్‌లో తీవ్రమైన పోటీ నెలకొన్న నేపథ్యంలో అమెజాన్ తీసుకున్న ఈ నిర్ణయం వినియోగదారులపై ఎలాంటి ప్రభావం చూపుతుందో చూడాలి. నెట్‌ఫ్లిక్స్ వంటి కొన్ని ప్రధాన వేదికలు ఇప్పటికీ ప్రకటనలు లేని సేవలను అందిస్తున్నాయి.

అమెజాన్ యొక్క ఈ చర్య వినియోగదారులను ఇతర వేదికల వైపు ఆకర్షించే అవకాశం కూడా ఉంది. ఏది ఏమైనప్పటికీ, జూన్ 17 నుంచి ప్రైమ్ వీడియోలో ప్రకటనల ప్రారంభం కానున్నాయి.


# ఆరు రోజుల తర్వాత.. శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్‌లో తిరిగి ప్రారంభమైన విమాన




జమ్ము కశ్మీర్‌లోని శ్రీనగర్ ఎయిర్ పోర్ట్ లో విమాన సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలతో ఉత్తర, వాయువ్య ప్రాంతాల్లో దాదాపు 32 విమానాశ్రయాలను అధికారులు మూసివేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందంతో సోమవారం ఆయా విమానాశ్రయాలు తిరిగి తెరుచుకున్నాయి.శ్రీనగర్ ఎయిర్‌పోర్ట్‌ను కూడా అధికారులు నిన్ననే తెరిచినప్పటికీ విమాన కార్యకలాపాలు మాత్రం మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఇవాళ తొలి విమానం ఎయిర్ ఇండియాకు చెందిన %ూ×% 827 విమానం ఢిల్లీ నుంచి శ్రీనగర్‌కు వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. దాదాపు ఆరు రోజుల తర్వాత ఈ ఎయిర్‌పోర్ట్‌లో విమాన కార్యకలాపాలు మొదలు కావడంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

32 ఎయిర్‌పోర్టులు రీఓపెన్.. భారత్-పాకిస్థాన్‌ల మధ్య ఉద్రిక్తతలతో ఉత్తర, వాయువ్య ప్రాంతాలలో మూసివేసిన 32 ఎయిర్‌పోర్టులను తిరిగి తెరిచినట్టు భారత విమానయాన నియంత్రణ సంస్థ సోమవారం ప్రకటించింది. రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ కుదరడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. శ్రీనగర్, ఛండీగఢ్, అమృత్‌సర్‌లో విమానాల రాకపోకలు ప్రారంభమైనట్టు ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ) స్పష్టం చేసింది. ప్రయాణికులు విమానాల స్టేటస్ కోసం ఆయా సంస్థల ఎయిర్‌లైన్స్‌లను నేరుగా లేదా వారి వెబ్‌సైట్‌ల ద్వారా వివరాలను తెలుసుకోవాలని ఏఏఐ సూచించింది.

# 2027లో రోహిత్, కోహ్లీ వరల్డ్‌కప్ ఆడరు: సునీల్ గవాస్కర్



న్యూఢిల్లీ: 2027లో జరగనున్న వన్డే వరల్డ్ కప్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు ఆడేది డౌటే అని మాజీ క్రికెటర్ సునీల్ గవాస్కర్(%ాబఅఅశ్రీ +ఖఱఙం౯ఖతీ%) తెలిపాడు. స్పోర్ట్స్ టుడేకు ఇచ్చిన ఇంటర్వ్యూలో గవాస్కర్ ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. రోహిత్, కోహ్లీలు ఇటీవల టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన విషయం తెలిసిందే. టెస్టు, టీ20లకు రిటైర్ అయిన నేపథ్యంలో.. ఆ ఇద్దరూ 2027లో వన్డే వరల్డ్‌కప్ ఆడుతారన్న నమ్మకం లేదన్నారు. చాలా హుందాగా ఈ విషయాన్ని చెబుతున్నానని, వాళ్లు ఆ వరల్డ్‌కప్‌లో ఆడేది అనుమానమే అని, ఒకవేళ వాళ్లు సెంచరీల మీద సెంచరీలు చేస్తే .. ఆ దేవుడు కూడా వాళ్లను ఆపలేరని గవాస్కర్ అన్నాడు.ఆ ఇద్దరి వన్డే భవిష్యత్తు సెలెక్షన్ కమిటీ చేతుల్లో ఉంటుందన్నాడు. టెస్టులకు కోహ్లీ రిటైర్మెంట్ ఇవ్వడాన్ని గవాస్కర్ తప్పుపట్టలేదు. సెలెక్టర్లతో చర్చించిన తర్వాత ఆ ఇద్దరు ఆటగాళ్లు నిర్ణయం తీసుకుని ఉంటారని గవాస్కర్ పేర్కొన్నాడు. టెస్టులకు విరమణ ప్రకటించాలన్న నిర్ణయాన్ని.. వాళ్లకు వాళ్లే తీసుకోవడం మంచి పరిణామం అని, అనుకున్నట్లే జరిగిందన్నాడు.టెస్టులకు బుమ్రాను కెప్టెన్‌గా చేయాలన్న నిర్ణయాన్ని గవాస్కర్ సమర్థించాడు. మరో వ్యక్తిని కెప్టెన్‌గా చేస్తే బుమ్రాపై భారం పడే అవకాశం ఉందన్నాడు. వికెట్ల కోసం బుమ్రాకు ఎక్స్‌ట్రా ఓవర్లు వేయమంటారని, ఒకవేళ అతనే కెప్టెన్ అయితే, అతనికి కావాల్సిన సమయంలో రెస్ట్ తీసుకునే ఛాన్సు ఉంటుందన్నాడు.

# అమెరికా వస్తువులపై భారత్ ప్రతీకార సుంకాలు..!



భారత వస్తువులపై అమెరికా విధించిన సుంకాలకు ప్రతీకారంగా.. అమెరికా వస్తువులపై భారత్ సుంకాలు విధించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని ప్రపంచ వాణిజ్య సంస్థకు తెలియజేసింది. భారత స్టీల్, అల్యూమినియంపై అమెరికా విధించిన సుంకాలకు ప్రతిగా భారత్ ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. కొన్ని ప్రత్యేకమైన అమెరికా వస్తువులకు ఇస్తున్న రాయితీలను నిలిపివేసి, దిగుమతి సుంకాలను పెంచనున్నట్లు వెల్లడించింది.అమెరికా ఇటీవల విధించిన టారిఫ్‌ల కారణంగా 7.6 బిలియన్ డాలర్ల విలువైన భారత ఎగుమతులపై ప్రతికూల ప్రభావం పడనుంది. అందుకే అగ్రరాజ్యం రక్షణాత్మక వైఖరిని అవలంభిస్తోందని భారత్ తప్పుపట్టింది. ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలపై భారీఎత్తున టారిఫ్‌లు విధించారు. క్రూడ్ స్టీల్ తయారీలో ప్రపంచంలోనే భారత్ రెండో స్థానంలో ఉంది. ఇప్పుడు దీనిపై ట్రంప్ టారిఫ్‌ల ప్రభావం పడనుంది.ఇప్పుడు అమెరికా వస్తువులపై ప్రతీకార టారిఫ్‌లు విధిస్తామని ప్రపంచ వాణిజ్య సంస్థకు భారత్ తెలియజేయడం ఇరుదేశాల మధ్య వాణిజ్య ఘర్షణ పెరుగుతోందనడానికి సంకేతంగా చెప్పవచ్చు. సరికొత్త వాణిజ్య ఒప్పందానికి న్యూఢిల్లీ-వాషింగ్టన్ అత్యంత సమీపానికి వచ్చినట్లు వార్తలొస్తున్న వేళ ఈ పరిణామాలు చోటుచేసుకోవడం గమనార్హం. అమెరికాకు వాణిజ్యలోటును తగ్గించడం కోసం ఈ డీల్ ద్వారా భారత్ చాలా రాయితీలను ఆఫర్ చేసినట్లు సమాచారం.

## ఫ్రీగా ఇస్తానంటే తీసుకోకపోవడం మూర?త్వం : డొనాల్డ్ ట్రంప్



కోట్ల రూపాయల ఖరీదు చేసే విమానాన్ని ఉచితంగా ఇస్తానంటే వద్దని చెప్పడం మూర?త్వం అవుతుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యానించారు. ఖతార్ పాలకులు డొనాల్డ్ ట్రంప్‌కు విలాసవంతమైన విమానాన్ని బహుమతిగా ప్రకటించారు. ఆ బహుమతిని స్వీకరించేందుకు ట్రంప్ తన సమ్మతి తెలిపారు. దీనిపై ప్రతిపక్ష డెమోక్రాట్‌లు విమర్శలు చేస్తున్నారు. జాతీయ భద్రతకు ప్రమాదకరం కావచ్చని అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నేపథ్యంలో విమనాన్ని గిఫ్ట్ అందుకోనుండటంపై ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి బహుమతిని వద్దని చెప్పడం ముర?త్వమే అవుతుందన్నారు. సోమవారం వైట్‌హౌస్ వద్ద గిఫ్టుకు సంబంధించి విలేకరులు అడిగిన ప్రశ్నలకు ట్రంప్ సమాధానాలు ఇచ్చారు. ఖరీదైన విమానాన్ని గిఫ్టుగా అందుకోవడం అనేది గొప్ప విషయంగా అభివర్ణించారు. 'వారు ఫ్రీగా జెట్ విమానం ఇస్తుంటే లేదు లేదు. నాకు ఫ్రీగా వద్దు. మీకు 1 బిలియన్ డాలర్లు లేదా 400 మిలియన్ డాలర్లు ఖరీదు కట్టిస్తా అని చెప్పాలా..? అని ప్రశ్నించారు. ఈ ఖరీదైన గిఫ్ట్ ద్వారా ఖతార్ రాయల్ ఫ్యామిలీ ఏమైనా లబ్ధి పొందనుందా..? భద్రతాపరమైన సమస్యలు తలెత్తవా..? అనే ప్రశ్నలకు ట్రంప్ అలాంటివేం జరగవని జవాబిచ్చారు. తాను ఇలాంటి ఆఫర్‌ను ఎప్పటికీ తిరస్కరించనని, ఉచితంగా ఖరీదైన విమానాన్ని ఇస్తున్నప్పుడు వద్దనడానికి తానేమైనా తెలివితక్కువ వాడినా..?' అని ప్రశ్నించారు. 'అధ్యక్ష కాలం ముగిసిన తర్వాత ఈ విమానాన్ని వ్యక్తిగతంగా వాడుకుంటారా..?' అన్న ఒక విలేకరి ప్రశ్నతో ట్రంప్ ఆగ్రహించారు. విమానాన్ని అధ్యక్ష లైబ్రరీకి ప్రదర్శన కోసం విరాళంగా ఇస్తానని చెప్పారు. కాగా డొనాల్డ్ ట్రంప్ ఈ వారంలో మధ్యప్రాచ్యంలో పర్యటించనున్నారు. ఈ క్రమంలో ఖతార్ పాలక కుటుంబం విలాసవంతమైన 747-8 జంబో జెట్ విమానాన్ని బహుమతిగా ప్రకటించింది. ఆ బహుమతిని స్వీకరించేందుకు ట్రంప్ అంగీకారం తెలిపారు. అధికారులు ఆ విమానానికి అధ్యక్ష విమానం 'ఎయిర్‌ఫోర్స్ వన్'కు తగ్గట్టుగా కొన్ని హంగులు సమకూర్చనున్నారు. ట్రంప్ పదవీ విరమణ చేసేవరకు ఆ విమానాన్ని 'ఎయిర్‌ఫోర్స్ వన్' కు కొత్త వెర్షన్‌గా వాడుకునేలా ప్రణాళికలు చేస్తున్నారు. అయితే దీనిపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ట్రంప్ ఈ ఖరీదైన బహుమతిని స్వీకరించడంతోపాటు దాన్ని ఎయిర్‌ఫోర్స్ వన్‌గా వినియోగించాలనుకోవడం జాతీయ భద్రతాపరమైన ప్రశ్నలను లేవనెత్తుతుందని పలువురు డెమోక్రాట్‌లు విమర్శిస్తున్నారు.

## అక్రమ ఫైనాన్స్, చిట్స్ నిర్వహిస్తున్న వ్యాపారుల ఇండ్లలో సోదాలు..

- 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు స్వాధీనం... ఆరుగురిపై కేసు నమోదు..
- ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 15 (అక్షరంన్యూస్)

నిబంధనలకు విరుద్ధంగా చిటీలు, ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారం నిర్వహిస్తున్న పలువురి ఇండ్లలో ఖమ్మం టౌన్ డివిజన్ పోలీసులు సోదాలు నిర్వహించినట్లు ఖమ్మం టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు గురువారం నగరంలోని పాకబండ బజార్, టిన్జీవోస్ కాలనీ,వేణుగోపాలనగర్, పంపింగ్ వెల్ రోడ్డు,గాంధీనగర్, ఆల్లీపూరం, కొత్తగూడెం, మంచుకొండ ప్రాంతాలలో నిబంధనలు విరుద్ధంగా నిర్వహిస్తున్న అనాధికార చిట్స్, అధిక వడ్డీలతో ప్రజలను పీడిస్తున్న ఫైనాన్స్/ గిరిగిరి వ్యాపారుల ఇండ్లలో ఏకకాలంలో 8 చోట్ల దాడులు నిర్వహించి తనిఖీలు చేసినట్లు తెలిపారు లక్షల విలువ చేసే 62 ఖాళీ బ్యాంక్ చెక్స్, 82 ప్రాంసరీ నోట్లు, 12 చిట్టి బుక్స్ లభ్యమయ్యాయినట్లు తెలిపారు. చిట్ నిర్వహుకులు తమ కస్టమర్ల నుండి సేకరించిన డబ్బును చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేయడం, దౌర్జన్యాలు, దాడులు చేయడం వంటి ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో నగరంలో అక్రమంగా నిర్వహిస్తున్న చిట్స్, ఫైనాన్స్ వ్యాపారుల ఇండ్లలో తనిఖీ చేసి ఆరుగురిలో అక్రమాలు జరుగుతున్నట్లు గుర్తించి వారిపై ఖమ్మం వన్ టౌన్ ,టూ టౌన్, ఖ?న్నపూరం హవేలీ,రఘునాథపాలెం పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజల అవసరాలను అసరగా తీసుకొని గిరిగిరి పేరుతో అధిక వడ్డీ వ్యాపారాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ఏసీపీ హెచ్చరించారు. ఎవరైనా అనాధికార చిట్టిలు, అక్రమ ఫైనాన్స్ /గిరిగిరి నిర్వహిస్తే స్థానిక పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## దుర్గామాత ఆలయంలో మాజీ ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు



జనగామ జిల్లా/ రఘునాద పల్లి/( అక్షరం న్యూస్ ) మే 15:

మండలం లోని ఖిలాషాపురం గ్రామంలో దుర్గా మాత ఉత్సవాలలో స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, సందర్భంగా నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా ఉండాలని దుర్గామాత అమ్మవార్లను వేడుకున్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వై కుమార్ గౌడ్, మండల కో ఆర్డినేటర్ మునిపట్ల విజయ్, మండల సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గవ్వని నాగేశ్వర్ రావు, కొమురవెల్లి దేవస్థాన మాజీ డైరెక్టర్ కావటి రాజయ్య,మండల యూత్ అధ్యక్షులు దుబ్బాక హరీష్ గౌడ్ ,మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు,పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

- ధాన్యం కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్





జనగామ జిల్లా/రఘునాథపల్లి /( అక్షరం న్యూస్)మే 15:

ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు.గురువారం రఘునాథపల్లి మండలంలోని గోవర్ధనగిరి, కుర్చపల్లి గ్రామ పంచాయతీల్లో గల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేపట్టారు.ఈ సందర్భంగా సంబంధిత రిజిస్టర్ లను, ఓపీఎంఎస్ లో నమోదు చేసే ధాన్యం కొనుగోళ్లు, రైతుల వివరాలను, కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తేమ శాతం, బరువు కొలిచే విధానం, రికార్డుల నిర్వహణ, రశీదుల జారీ గురించి కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియలో వేగం పెంచాలన్నారు. ధాన్యం బస్తాలను లారీల్లో వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. ఓపీఎంఎస్ లో రైతులు, ధాన్యం కొనుగోళ్ల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని తెలిపారు.ఈ కేంద్రాల తనిఖీలో కలెక్టర్ వెంట తహసీల్దార్ మోసిన్ తో పాటుసంబంధిత అధికారులు, సిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# జులై 15 కల్లా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేయాలి...









- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార,
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.
- 80 శాతానికి పైగా పనులు పూర్తి...
- గ్రీన్ ఫీల్డ్ హైవే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించిన మంత్రి తుమ్మల...

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 15 (అక్షరంన్యూస్)

జులై 15 కల్లా ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే పనులు పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. గురువారం మంత్రి, అధికారులతో కలిసి వేంసూరు నుండి ధాంసలాపురం వరకు ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే గుండా ప్రయాణిస్తూ, క్షేత్ర స్థాయిలో పనుల పురోగతిని తనిఖీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఖమ్మం-దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే జిల్లాలో 3 ప్యాకేజులుగా విభజించి పనులు పురోగతి లో ఉన్నాయన్నారు. పనులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, సమస్యలు గురించి తెలుసుకోవడానికి పర్యటిస్తున్నట్లు తెలిపారు. జులై 15 కల్లా పూర్తిస్థాయిలో పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు.

ప్యాజేజి-1 క్రింద తల్లంపాడు నుండి సోమవరం వరకు 30 కి.మీ. మేర రోడ్డు నిర్మాణం రూ. 772.11 కోట్ల అంచనాలతో చేపట్టగా, 75 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఇట్టి ప్యాకేజీలో 32 స్ట్రక్చర్లు ఉండగా, 29 పూర్తయ్యాయని తెలిపారు. ధాంసలాపురం వద్ద ఎన్ఎస్పి కాల్వలో పిల్లర్ల విషయమై అలైన్మెంట్ లో కాస్త ఆలస్యం అవగా, ప్రస్తుతం పనులు వడివడిగా సాగుతున్నాయన్నారు.

ప్యాకేజి-2 క్రింద సోమవరం నుండి చింతగూడెం వరకు 27 కి.మీ. మేర రూ. 637.11 కోట్ల అంచనాలతో పనులు చేపట్టినట్లు, ఇప్పటివరకు 81 శాతం పనులు పూర్తయినట్లు తెలిపారు. ఇట్టి ప్యాకేజీలో 39 స్ట్రక్చర్లకు గాను 35 నిర్మాణాలు పూర్తయినట్లు ఆయన అన్నారు.

ప్యాకేజి-3 క్రింద చింతగూడెం నుండి రేచర్ల వరకు 38 కి.మీ. మేర రూ. 804.69 కోట్ల వ్యయ అంచనాలతో పనులు చేపట్టగా, ఇప్పటి వరకు 85 శాతం పనులు పూర్తయినట్లు అన్నారు. ఈ ప్యాకేజి కి సంబంధించి 55 స్ట్రక్చర్లు ఉండగా, 51 నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు.

పనుల పురోగతికి ఎటువంటి సమస్యలు లేవని, అన్ని ప్యాకేజీలలో పనులు సమాంతరంగా కొనసాగుతున్నాయని అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణంలో సర్వీస్ రోడ్ విషయమై ప్రతిపాదనలు సమర్పించి, మంజూరు చేయిస్తామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రాంత మంత వ్యవసాయ ప్రాంతం కావున, సర్వీస్ రోడ్ చాలా అవసరమని మంత్రి అన్నారు.

గ్రీన్ ఫీల్డ్ హైవే లో సత్తుపల్లి నియోజకవర్గ పరిధిలో 3 ఎక్జిట్లు ఉన్నాయని, దేశంలోని ఏ రాష్ట్రంలోని నియోజకవర్గ పరిధిలో గ్రీన్ ఫీల్డ్ హైవే లో 3 ఎక్జిట్లు లేవని మంత్రి అన్నారు. గ్రీన్ ఫీల్డ్ హైవే అందుబాటులోకి వస్తే, ప్రయాణ సమయం ఎంతో ఆదా అవుతుందని, రవాణా వ్యవస్థ మెరుగవుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, నేషనల్ హైవే పిడి దివ్య, కల్లూరు ఆర్డీవో ఎల్. రాజేందర్ గౌడ్, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే ఖమ్మం టు రాజమండ్రి హైవే ను పరిశీలిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు






### సిరిపురం గ్రామం వద్ద మంత్రితుమ్మల నాగేశ్వరరావు కి స్వాగతం పలికిన... వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్...

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 15 /వైరా (అక్షరంన్యూస్)

వైరా నియోజకవర్గ పరిధిలోని వైరా మండల కేంద్రం మీదగా సూర్యాపేట టు దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నేషనల్ హైవే పనులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలిస్తున్నారు దాంట్లో భాగంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని హైవే వైరా నియోజకవర్గ ప్రారంభం దగ్గర మంత్రి కి ఘన స్వాగతం పలికి వారితో పాటు కలిసి హైవేను పరిశీలిస్తున్న వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా ఓబీసీ కాంగ్రెస్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, అదేవిధంగా వైరా నియోజకవర్గ నాయకులు వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా నియోజకవర్గ పిసిసి మెంబర్ కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, మార్క్ ఫైడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజా, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, మచ్చ బుజ్జి, మట్టూరి నాగేశ్వరరావు, ధర్నా రాజశేఖర్, జవ్వాజి నాగరాజు, తెల్లూరి వీరయ్య, చింతనిప్పు మాధవరావు, రావూరి అజయ్, తదితరులు పాల్గొన్నారు....





# వివాహ వేడుక లో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 15 (అక్షరంన్యూస్)

కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన ఆవుల నాగేశ్వరరావు - లింగమ్మ ల కుమారుడైన సాయి - సుక్కమ్మ ( కొణిజర్ల మండలం లింగగూడెం గ్రామానికి చెందిన మాదాసు కోటయ్య, నాగమణి ల కుమార్తె) ల కు జరిగిన క్రైస్తవ వివాహ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని నూతన వధూవరులను అక్షింతలు వేసి నిండు నూరేళ్ల పాటు చల్లగా, అనురాగ దాంపత్యంతో జీవించాలని, వివాహం అనే శుభ కార్యక్రమం జీవితంలో ఒక మైలురాయి లాంటిదని, ఆనందంగా సుఖ సంతోషాలతో గడపాలని మనసారా ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గ్రామస్తులు అడిగిన సమాచారం మేరకు ఇండ్లు లేని అర్హులైన నిరుపేదలకు విడతల వారీగా మంజూరు చేయడం జరుగుతుందని, గత ఏప్రిల్ నెల నుండి రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమైందని, అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని, బీసీ ఎస్సీ ఎస్టీల పక్షపాతి కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదాల కారణంగా ఎంత లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, తీవ్ర నష్టం జరిగినప్పటికీ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఒక్కొక్కటిగా పథకాలు అమలు చేస్తున్నాయని, అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేసే విధంగా ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేకపోతుల మహేష్, బండి లక్ష్మీనర్సు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, బండి ఉపేందర్ దొడ్ల వెంకన్న ఆవుల నరసింహారావు,బాదావత్ నాగరాజు తొండల ముత్తయ్య అనంతుల శ్రీను, వేముల బుచ్చిబాబు కొమ్మిని అప్పారావు, పల్లె ఉపేందర్ జలగం వెంకటేష్ ఆవుల వెంకన్న, ఆవుల నగేష్, జంపాల ఉపేందర్, మరియు తదితర బంధుమిత్రులు పాల్గొన్నారు.

# దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను పరిశీలించిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

### సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 15 /తల్లాడ (అక్షరంన్యూస్ )

సత్తుపల్లి నియోజకవర్గం వేంసూరు వెల్లి దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ విజయకుమార్ తో తల్లాడ

మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించి అనంతరం ప్రెస్ మీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి , దీవెల క్రిష్టయ్య , కటికి కిరణ్ కుమార్, వారాల అజయ్, ఇస్నేపల్లి వెంకటేశ్వర్లు, భూక్య అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అగ్రిగోల్డ్ వెంచర్లను జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలి ..

- కప్పలబంధంలోని అగ్రిగోల్డ్ వెంచర్ ను సందర్శించిన బాధితులు..
- కల్లూరు ఆర్.డి.ఓ కు వినతిపత్రం అందజేత...





ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 15/ వైరా (అక్షరంన్యూస్)

అగ్రిగోల్డ్ వెంచర్లు ఆక్రమణకు గురికాకుండా ప్రభుత్వం జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్ర బాబు డిమాండ్ చేశారు. గురువారం ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని కప్పల బంధం వద్ద ఉన్న అగ్రిగోల్డ్ సంస్థకు చెందిన 290 ఎకరాల వెంచర్ ను అగ్రిగోల్డ్ బాధితుల బృందం సందర్శించారు. అనంతరం అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని కల్లూరు ఆర్.డి.ఓ రాజేంద్ర గౌడ్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గుడిమెట్ల రజిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో యర్ర బాబు మాట్లాడుతూ 2014లో అగ్రిగోల్డ్ కంపెనీ మూత పడినప్పటి నుండి నేటి వరకు అగ్రిగోల్డ్ వెంచర్లు ఆక్రమణకు గురైతున్నవని, అపరిచితులు కప్పలబంధం వెంచర్ లో పంటలు పండించు కుంటున్నారని, ప్రభుత్వం అగ్రిగోల్డ్ వెంచర్లను జప్తు చేసి బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. 1995లో ప్రారంభించిన అగ్రిగోల్డ్ కంపెనీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో దాదాపు 5 వేల కోట్ల రూపాయలు డిపాజిట్లు వసూలు చేసి పలు వెంచర్లు, కంపెనీలను ప్రారంభించారని తెలిపారు. 2015లో డిపాజిట్ దారులకు డబ్బులు తిరిగి ఇవ్వకుండా మోసం వేసిందని విమర్శించారు. బాధితులు ఆందోళన చేయడంతో మేనేజిమెంట్‌ను అరెస్టు చేసి గత ప్రభుత్వాలు చేతులు దులుపుకున్నవని, తమ కష్టార్జితం నష్టపోయామని, మోసపోయామని కొంతమంది డిపాజిట్ దారులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ కంపెనీలో డిపాజిట్ చేసిన నగదు ఐదు వందల కోట్ల రూపాయల వరకు ఉంటాయని, తెలంగాణ రాష్ట్రంలో అగ్రిగోల్డ్ ఆస్తుల విలువ వెయ్యి కోట్లకు పైగా ఉంటాయని వారన్నారు. అగ్రిగోల్డ్ కంపెనీ మూతపడి పది సంవత్సరాలు గడిచినా బాధితులకు న్యాయం జరగలేదని, ఇటీవల కాలంలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి మెమోరాండం ఇవ్వడంతో అగ్రిగోల్డ్ సమస్యపై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, అగ్రిగోల్డ్ ఆస్తులన్నింటిని వేలం వేసి బాధితులకు డబ్బులు చెల్లిస్తామని హామీ ఇచ్చారని, కానీ ఆదిశగా నేటి వరకు ఎలాంటి చర్యలు చెపట్టలేదని అన్నారు. వెంటనే అగ్రిగోల్డ్ బాధితులకు డబ్బులు చెల్లించి రాష్ట్ర ప్రభుత్వం న్యాయం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అగ్రిగోల్డ్ బాధితుల సంఘం రాష్ట్ర కార్యదర్శి గోగుల వెంకటేశ్వర్లు, ఖమ్మం జిల్లా కార్యదర్శి ఊరుకోండ రాజు, మైలవరపు లక్ష్మి, కట్ల సతీష్, ప్రకాష్, రాజు, రాజకుమారి, కొప్పుల పామణరావు, సైదులు, బి.మురళి, పుష్ప , జాను, రవి, రాయల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పేదవారి కుటుంబాలకు అండగా నిలిచిన.. తుమ్మల యుగంధర్



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 15 (అక్షరంన్యూస్)

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సిఫార్సు మేరకు ఖమ్మం పట్టణంలోని ముస్తఫా నగర్ వాసి షేక్ ఫాతిమా కూతురు అదిల్

ఆరోగ్య ఖర్చులకు 150000 రూ మరియు 52వ డివిజన్ వాసి కడియాల అచ్చమ్మ భర్త ప్రసాద్ నిమ్స్ లో మోకాలి శాస్త్ర చికిత్స కోసం 75000రూ ముఖ్యమంత్రి సహాయ నిధి నుండీ మంజూరు అయిన ఎల్ ఓసి ను గురువారం క్యాప్ కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ అందించారు .. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు పాల్గొన్నారు...

## మే 20న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి ..

### అఖిలపక్ష రాజకీయ పార్టీలు ,ప్రజా సంఘాల ముఖ్య నాయకులు







ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 15/ తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ స్థానిక దొడ్డ కృష్ణయ్య భవనంలో బిజెపి యేతర అఖిలపక్ష రాజకీయ పార్టీలు ప్రజా సంఘాల ముఖ్య నాయకుల సమావేశం సిపిఎం మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి సేలం సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను కార్పొరేట్ అనుకూల విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న అఖిలపక్ష రైతు సంఘాలు కార్మిక సంఘాలు మహిళ సంఘాలు ఉద్యోగ సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయని ఈ సమ్మెకు బిజెపి యేతర రాజకీయ పార్టీలన్నీ మద్దతు ఇచ్చాయని దేశంలో ఉన్నటువంటి 90 శాతం మంది ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పక్కనపెట్టి సామ్రాజ్యవాద కార్పొరేట్ విధానాలకు అనుకూలంగా దేశ ప్రజల ప్రయోజనాలను పక్కనపెట్టి కుల మతాల మధ్య చిచ్చు పెట్టి పరిపాలన సాగిస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలందరూ ఐక్యంగా తమ హక్కులను కాపాడుకోవటం కోసం సమ్మెలో పాల్గొని గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు తద్వారా నరేంద్ర మోడీకి బిజెపి ప్రభుత్వానికి దేశసార్వభౌమాధికారాన్ని అమెరికాకు తాకట్టు పెట్టిన మోడీ ప్రభుత్వానికి కనువిప్పు కలిగేలా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు చలమాల విటల్ రావు టి యు సి ఐ జిల్లా నాయకులు డి శ్రీనివాసరావు షేక్ లాల్మియా రైతు సంఘం మండల అధ్యక్షులు కళ్యాణపు కృష్ణయ్య వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పులి కృష్ణయ్య సిఐటియు నాయకులు షేక్ మస్తాన్ చల్లా నాగేశ్వరరావు సత్తెనపల్లి నరేష్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు తాళ్ల రాణి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు చిర్ర లింగయ్య గుడిపల్లి కృష్ణయ్య గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు నరేష్ ముచ్చింతల ఎల్లారావు చాపల రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.

## సమత గ్రంథాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సతీమణి



జ్యోతి నగర్ఎన్టిపిసి, మే 15: పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం మూడో డివిజన్ అన్నపూర్ణ కాలనీలోని సమతా గ్రంథాలయాన్ని శుక్రవారం బాగా పొద్దు పోయాక రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ సందర్శించారు. గ్రంథాలయంలో ఉన్న పుస్తకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మనాలి ఠాగూర్ మాట్లాడుతూ సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ నిర్వాహకులు దుర్గం నగేష్ - ప్రమీల దంపతులు సమాజ సేవలో భాగంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా అందరూ జ్ఞానవంతులు కావాలన్న తలంపుతో సమతా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేసి ఎంతోమందికి జ్ఞానం పెంపొందించే విధంగా ముందుకు సాగడం గొప్ప విషయం అన్నారు. గ్రంథాలయానికి కావలసిన పుస్తకాలతోపాటు అవసరమైన సామాగ్రిని మక్కాన్సింగ్ సేవా సమితి ద్వారా సమకూరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ రెండవ డివిజన్ అధ్యక్షులు మడిపల్లి మల్లేష్ జన్మదిన వేడుకలు నిర్వహించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మూడవ డివిజన్ అధ్యక్షులు ఈదునూరి మల్లేష్ మహిళా అధ్యక్షురాలు నాసా సునీత, యూత్ అధ్యక్షులు ముచ్చకుర్తి రమేష్, జూల అవినాష్ ,ఆర్పి దాసరి స్వప్న, దెబ్బట హేమలత, లంక రాజేశ్వరి, ఆర్ లక్ష్మి, మరియమ్మ, జయ, భవాని,అనురాధ, ఈదునూరి ప్రమీల, షకీన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మిట్టపల్లి అభిషేక్ జన్మదిన వేడుకలు..

**వృద్ధాశ్రమంలో అన్నదానం..**







ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 15/ వైరా (అక్షరంన్యూస్)

వైరా మండలం గొల్లపూడి అనాథ వృద్ధాశ్రమంలో లయన్ మిట్టపల్లి నాగేశ్వరరావు తనయుడు అభిషేక్ పుట్టిన రోజుల సందర్భంగా వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వర ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యుల పుట్టినరోజులు పెళ్లిరోజు పురస్కరించుకొని ఆశ్రమల్లో అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. వృద్ధాశ్రమాలు ఉండటం బాధాకరమని వృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూడాలని నిర్వాహకులు వారి యోగక్షేమం కూడా అడిగి తెలుసుకుని వారికి చేదోడు వాదోడుగా ఉండాలని సూచించారు అనంతరం పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఏడు నూతల బుచ్చి రామారావు చెరుకూరు శ్రీనివాసరావు షేక్ లాల అహ్మద్ వృద్ధాశ్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగత నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి









- **సానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.**
- **సన్న బియ్యం పథకం దేశానికే ఆదర్శం**
- **వరంగల్ ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్**

జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ )మే 15: కాంగ్రెస్ ను మరింత బలోపేతం చేయడానికి కార్యకర్తలు రేటింపు ఉత్సాహంతో పని చేయడంతో పాటు సంసాగత నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలని వరంగల్ ఎంపి కడియం కావ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మండలంలోని నిడిగొండ సత్యసాయి కన్వెన్షన్ హాల్లో గురువారం జరిగిన సేషన్ ఘనాపూర్ నియోజక వర్గ సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అధ్యక్షత వహించగా, స్టేషన్ ఘనాపూర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి,నాయిని రాజేందర్ రెడీ రాష్ట్ర అయిల్ పేడ్ కార్పొరేషన్ చైర్మన్ జం గా రాఘవరెడ్డి నియోజకవర్గ పరిశీలకులు ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, లింగం యాదవ్ హాజరై మాట్లాడారు. సమావేశానికి నియోజకవర్గంలోని ఏడు మండలాల నాయకులతో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపి కడియం కావ్య మాట్లాడుతూ కాంగ్రెస్ తోనేరాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయ సాధన, రాజ్యాంగ పరిరక్షణ సాధ్యమవుతుందని, రాహుల్ గాంధీ ప్రదాన మంత్రి అయ్యే వరకు అందరూ సైనికుల్లా అంకిత భావంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఉక్కు మహిళ ఇందిరా గాంధీ గొప్పతనం ముందు నరేంద్ర మోదీ చాలా తక్కువని అన్నారు. కడియం శ్రీహరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ స్థాయి అధ్యక్షుల ఎంపికలో సీ నియార్టితో పాటు సమర్థతను గీటురాయిగా తీసుకోవాలని, వారితో పార్టీకి లాభం జరుగాలి తప్ప వారు పార్టీకి భారం కాకు %శీ% డా చూసుకోవాలని పార్టీ పరిశీలకులకు సూచించారు. నీటి పారుదల, వైద్యం, విద్య సంక్షేమ కార్యక్రమాల ఎజెండాతోనే వ మందుకు వెళ్తున్నాని. అందులో భాగంగానే నియోజక అభివృద్ధి కోసం సిఎం రేవంత్ రెడ్డి సహకారంతో రూ.850 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిగాయని అన్నారు. రాబోయే రెండు సంవత్సరాలలో నియోజకవర్గంలోని ప్రతి ఎకరాకు రెండు పంటలకు సరిపోను గోదావరి జలాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఒర్వలేక అక్కసుతో బీఆర్ఎస్, బీజేపీ నాయకులు రాష్ట్ర ప్రభుత్వంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని, వాటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. త్వరలో జరుగబోయే స్థానిక సంస్థల పన్నికట్టలో కాంగ్రెస్ జెండా ఎగురవేసి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీకి కంచు కోట అని నిరూపించుకోవాలని అన్నారు. సమావేశంలో రాష్ట్ర గ్ర%శీ%థాలయ సంస్థ చైర్మన్ రియాజ్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, జనగా మ, స్టేషన్ ఘనాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, చైర్పర్సన్లు శివరాజ్ యాదవ్, లావణ్య, జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చ %శీ%దర్ రెడ్డి, మాజీ జడ్పీ టీసీలు బొల్లం అజయ్ మ ణికంఠ, గుడి వ%శీ% శీధర్ రెడ్డి జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బోనాసి క్రాంతి కుమార్, లింగాజీ, అమ్మతరావు. నరేందర్ రెడ్డి, కోళ్ల రవి, మేకల వరలక్ష్మి, నామాల బుచ్చయ్య, నీలం యువరాజ్ తదితరులు పాల్గొన్నారు

# సర్వేలో వెల్లడైన ప్రజా సమస్యలపై ఆందోళనలు...



**ప్రభుత్వం మీద ఒత్తిడి తేవడం కోసం**

**శనివారం కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి ..**

**ప్రెస్ మీట్ లో సిపిఎం నేత వై విక్రమ్**

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 15 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరంలోని 60 డివిజన్ లలో తమ పార్టీ ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా ప్రజా సమస్యలపై ఇంటి ఇంటికి తిరిగి సర్వే చేశామని, ప్రజలు అసంతృప్తిగా వున్న ఖమ్మం నగరం ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ శనివారం కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమం జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ సెక్రటరీ వై విక్రమ్ కోరారు. గురువారం సుందరయ్య భవన్ లో జరిగిన ప్రెస్ మీట్ లో విక్రమ్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సమస్యలు పరిష్కారం కాకపోవడంతో కాంగ్రెస్ కు అధికారం ఇచ్చారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 20 నెలలు అవుతున్నా నగరంలో ప్రజా సమస్యలు పరిష్కారం కాలేదు అని, ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి చేస్తున్నట్లు తెలిపారు.

సంవత్సరాల నుండి పెండింగ్ లో వున్న అర్హత వున్నవారికి ఇంటి స్థలాలు ఇవ్వాలి...

ఇందిరమ్మ 500000/-రూ:ల పథకం లో ఎటువంటి షరతులు లేకుండా ఒకేసారి ఐదు లక్షలు ఇవ్వాలి...కొత్త పింఛన్లు ఇవ్వాలి...

కాంగ్రెస్ ప్రభుత్వ హామీ మేరకు పెంచి ఇవ్వాలి.... రేషన్ కార్డ్స్ వెంటనే అందజేయాలి... మహాలక్ష్మి పథకం (2500/-) వెంటనే అమల్లోకి తేవాలి...

ఇందిరమ్మ ఆత్మీయ భరోసా (ఉపాధి హామీ) కింద సంవత్సరానికి 12 వేలు ఇవ్వాలి.... డంపింగ్ యార్డ్ సమస్యకు.. కమాన్ బజార్-గాంధీ చౌక్ మధ్య మధ్య గేట్ సమస్యకు, అలాగే సారధి నగర్ రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యకు శాశ్వత, మరియు శాస్త్రీయతతో కూడిన పరిష్కారం చేయాలి....విలీన శివారు ప్రాంతాలకు అభివృద్ధి నిధులు కేటాయించాలి.... నగరంలోని ప్రధానమైన రోడ్లు... ఎన్ ఎస్ టి రోడ్, పి.ఎస్.ఆర్ రోడ్, డిపో రోడ్, రైల్వే స్టేషన్ రోడ్డు, ఖిల్లా రోడ్డు, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి సరిత క్లినిక్ సెంటర్ వరుకు రోడ్, పాత సిపిఐ ఆఫీసు రోడ్ , ఎన్.ఎస్.టి రోడ్, చెరువు బజార్ రోడ్, దానవాయిగూడెం రోడ్డు, ఇలా నగరంలోని ప్రధానమైన అంతర్గత రోడ్లను వెడల్పు చేయాలి.... నగరంలోని పలుచోట్ల బస్తీ దావఖానాలు ఏర్పాటు చేయాలి....త్రీ టౌన్ లో.. మినీ స్టేడియం ను ఏర్పాటు చేయాలి.... త్రీ టౌన్ మార్కెట్ వద్ద రైతులకు, కార్మికులకు ఐదు రూపాయలు భోజనం పథకం ఏర్పాటు చేయాలి..... నగరంలో వివిధ చోట్ల పార్కుల్లో ఓపెన్ జిమ్ లు ఏర్పాటు చేయాలి...వికలాంగుల కాలనీ దగ్గరలో ఉన్న ఎన్ ఎస్ పి కాలువపై బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి... టేకులపల్లిలోని డబల్ బెడ్ రూమ్స్ వద్ద నుంచి ఎన్ ఎస్ పి కాలువపై బ్రిడ్జిని ఏర్పాటు చేయాలి.... నగరంలో ప్లాస్టిక్ నిషేధంపై, అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలి..అంతర్గత రోడ్లకు అనుసంధానంగా సైడ్ డ్రైనేజ్ లు నిర్మించాలి... వరదలు వచ్చినప్పుడు జనవాసంలోకి వరదలు రాకుండా వుండే విధంగా నాళాలను ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి.. రాజీవ్ యువ వికాస్ పథకానికి సివిల్ స్కోర్ తో సంబంధం లేకుండా పథకం అమలు చేయాలి.... ఖమ్మం కేంద్రంగా యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి.... నగరంలోని ఎన్ ఎస్ పి భూములను, అలాగే ఇతర ప్రభుత్వ భూములను వివిధ జిఓ ల పేరుతో ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి....

వైరా రోడ్డులో పేషెంట్ లు కోసం ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఏర్పాటు చేయాలి...మున్నేరు వాల్ నిర్వాసితులకు, 2013 చట్ట ప్రకారం నష్టపరిహారం ఇచ్చి, వారికి తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలి... అండర్ డ్రైనేజీ వ్యవస్థకి, తగిన నిధులు కేటాయించాలి.... నగరంలో ఉన్న ప్రతి రహదారికి తక్షణమే వీధి దీపాలను, పెద్ద రహదారుల వెంట సెంట్రల్ లైటింగ్ లు ఏర్పాటు చేయాలి...బైపాస్ రోడ్ రాపర్తి బ్రిడ్జి వద్ద

రెండోవ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి...

ప్రజలు ప్రధానంగా పై సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు అని, ఈ సమస్యలు పరిష్కారం కోసం శనివారం జరగబోయే కార్పొరేషన్ కార్యాలయం ముట్టడి ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఏ . జబ్బర్ , దొంగల తిరుపతిరావు , ఎన్ నవీన్ రెడ్డి, ఎస్ కె మీరా సాహిబ్, భుక్యా శ్రీనువాసురావు, బోడపట్ల సుదర్శన్, బి ఉపేంద్ర, ఎస్ కె నాగులు మీరా పాల్గొన్నారు.

## నా కథ సినిమాగా వస్తూ చూడాలని ఉంది: భజ్జీ

భారత క్రికెట్ చరిత్రలో అత్యంత గొప్ప బౌలర్లలో హర్భజన్ సింగ్ ఒకరు. తన స్పిన్ బౌలింగ్‌తో పాటు-, కీలక సమయాల్లో బ్యాటింగ్‌తోనూ ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించాడు. 'టర్బనేటర్'గా పిలువబడే హర్భజన్ క్రికెట్ కెరియర్ సినిమాటిక్ గా ఉంటుందని దాన్ని వెండితెరపై చూపిస్తే వర్కవుట్ అవుతుందని కొందరి ఒపీనియన్. రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో భజ్జీ తన జీవిత కథ సినిమాగా వస్తే చూడాలని ఉందన్నాడు. అంతేకాకుండా తన రోల్ కు పాత్రకు న్యాయం చేయాలని భావిస్తున్న ఇద్దరు హీరోల పేర్లను వెల్లడించాడు.అందుల్లో ఒకరు విక్కీ కౌశల్ మరొకరు రణవీర్ సింగ్. తన పాత్రకు వీరైతేనే బాగుంటుందని చెబుతున్నాడు. ఇప్పటికే కపిల్ బయోపిక్ 83లో రణ్ వీర్ సింగ్ కపిల్ దేవ్ గా కనిపించాడు. బహుశా ఇదే రన్వీర్ తన పాత్ర కూడా చేస్తే బాగుంటుందని భజ్జీ భావిస్తున్నాడేమో. గతంలో రణవీర్ సింగ్ '83' చిత్రంలో కపిల్ దేవ్ పాత్రలో ఒదిగిపోయి, ఆ పాత్రను ఎంత అద్భుతంగా పోషించగలడో నిరూపించుకున్నాడు. ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద పెద్దగా విజయం సాధించకపోయినా, రణవీర్ నటనకు మాత్రం ప్రశంసలు దక్కాయి. మరోవైపు, విక్కీ కౌశల్ 'ఛావా' చిత్రంలో తన పాత్రలో సీరియస్ నెస్ ను చూపించాడు.బాక్సాఫీస్ వద్ద రూ. 600 కోట్లకు పైగా వసూలు చేసాడు. హర్భజన్ సింగ్ బయోపిక్‌లో తన పాత్రను ఎవరు పోషిస్తారో, ఆ చిత్రం ఎలా రూపుదిద్దుకుంటు-ందో చూడాలి. విక్కీ కౌశల్ తన ఇంటెన్సిటీతో కాని రణవీర్ సింగ్ తన ఎనర్జీతో భజ్జీ పాత్రలో మెప్పిస్తారో లేరో చూడాలి.

## దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్‌లో ఎన్టీఆర్?

తాజా సమాచారం ప్రకారం సినీ పితామహుడిగా పరిశ్రమ కొనియాడే దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్ లో నటించేందుకు తారక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ప్రచారం నడుస్తుంది. ఈ ప్రాజెక్టు వెనుక రాజమౌళి, కార్తికేయ, వరుణ్ గుప్తా ప్రమేయం కూడా ఉందని టాక్. అంతే కాదు.. ఇప్పటికే స్క్రిప్ట్ కూడా సిద్ధం కాగా, అది విన్న జూనియర్ ఎన్టీఆర్ చాలా ఎగ్జైట్ అయి ఓకే చేశారట. అయితే భారతీయ చలన చిత్ర పరిశ్రమ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రెండేళ్ల కిందటనే 'మేడ్ ఇన్ ఇండియా' అనే సినిమా అనౌన్స్ చేయగా, దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో నితిన్ కక్కర్ మూవీని తెరకెక్కించబోతున్నట్టు తెలిపారు. దీనికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలు, త్వరలో వెల్లడిస్తామని అప్పుడు చెప్పగా, ఆ తర్వాత దాని నోరు విప్పింది లేదు. కాని ఇప్పుడు ఉన్నట్టుండి ఇందులో ఎన్టీఆర్ నటిస్తారని వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి. దాదాసాహెబ్ ఫాల్కే జీవితం చాలా పెద్దది.

# చిత్రోదయం

## మ్యాన్ ఆఫ్ ద మ్యాన్షన్ హౌజ్



నందమూరి బాలకృష్ణ ఓ పాపులర్ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్‌గా చేస్తున్నారు. అది కూడా ఆయనకు నచ్చిన బ్రాండ్ కావడం విశేషం. ఇంతకు ముందు ఆయన కొన్ని యాడ్స్ చేసినా... ఇది మాత్రం సమ్‌థింగ్ స్పెషల్ అని చెప్పాలి. బాలయ్య చేసిన కొత్త యాడ్ తాజాగా విడుదల చేశారు. బాలయ్య కు ఇష్టమైన డ్రింకింగ్ బ్రాండ్ ఏది? అనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అమెరికా వెళ్లినా సరే తన వెంట మ్యాన్షన్ హౌస్ తీసుకుని వెళతారని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆయన చిన్న అల్లుడు చెప్పిన విషయం తెలిసిందే. కానీ ఎప్పుడూ దాని గురించి బాలయ్య తన నోటి వెంట చెప్పింది లేదు. కానీ ఈసారి ఏకంగా ఈ బ్రాండ్ పై యాడ్ చేసి షాక్ ఇచ్చాడు. ఈ యాడ్‌లో బాలయ్య లుక్ అదిరిపోయింది. అయితే ఆహా తెలుగు ఓటీటీలో ఆయన హోస్ట్ గా చేసిన 'అన్‌స్టాపబుల్' టాక్ షోకి మ్యాన్షన్ హౌస్ అడ్వర్టయిజింగ్ స్పార్టర్ అయింది. అప్పుడు మొదటిసారి బాలయ్య నోటి వెంట మ్యాన్షన్ హౌస్ అని వచ్చింది. ఇప్పుడు డైరెక్ట్ గా ఆ సంస్థకు ఆయన ప్రచారం చేస్తూ ఒక వాణిజ్య ప్రకటన చేయడం విషేశం ప్రజంట్ ఈ యాడ్ వైరల్ అవుతుంది.

## సరిగమకు ది ప్యారడైజ్ ఆడియో హక్కులు




హిట్ 3తో సూపర్ హిట్ అందుకున్న నేచురల్ స్టార్ నాని కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం ది ప్యారడైజ్. దసరా సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న శ్రీకాంత్ ఓదెల ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. రాక్ స్టార్ అనిరుధ్ రవిచందర్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండటంతో పాటలు కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా ఆడియో హక్కులు భారీ ధరకు అమ్ముడుపోయినట్లు తెలుస్తుంది. ప్రముఖ మ్యూజిక్ కంపెనీ సరిగమ మ్యూజిక్ రూ. 18 కోట్లకు 'ది ప్యారడైజ్' ఆడియో రైట్స్‌ని దక్కించుకున్నట్లు సమాచారం. నాని కెరీర్‌లో ఒక సినిమా ఆడియో హక్కులకు ఇంత పెద్ద మొత్తం రావడం ఇదే మొదటిసారని సినీ వర్గాలు చెబుతున్నాయి. సినిమా విడుదల కాకముందే ఆడియో హక్కులు ఇంత పెద్ద మొత్తానికి అమ్ముడుపోవడం చిత్ర యూనిట్‌కు ఉత్సాహాన్ని ఇచ్చింది. ఇటీవల విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. ఈ చిత్రం తెలుగుతో పాటు- హిందీ, తమిళ, కన్నడ, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ మరియు స్పానిష్ భాషల్లో వచ్చే ఏడాది (2026) మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ చిత్రం 1980ల కాలంలో హైదరాబాద్‌లో జరిగిన కొన్ని నిజమైన సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్నట్లు- సమాచారం. ఇది ఒక యాక్షన్ థ్రిల్లర్ కథాంశంతో రూపొందుతోంది.


## 2025 ఐపీఎల్ మే 17న రీస్టార్ట్

**హంగు, ఆర్భాటాలు లేకుండా నిర్వహణ!!**

2025 ఐపీఎల్ మే 17న రీస్టార్ట్ కానుంది. ప్లే ఆఫ్స్ రేసులో ఉన్న జట్లన్నీ టోర్నీకి రెడీ అవుతున్నాయి. ఆటగాళ్లు ఇప్పటికే తమతమ ఫ్రాంచైజీ క్యాంపుల్లో చేరి ప్రాక్టీస్ మొదలు పెట్టేశారు. మే 17న ఆర్సీబీ- కేకేఆర్ మ్యాచ్?తో టోర్నీ పునః ప్రారంభం కానుంది. అయితే మిగిలిన మ్యాచ్?లను ఎలాంటి హంగు, ఆర్భాటాలు లేకుండా నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది.ప్రస్తుత ఐపీఎల్?లో ప్లేఆఫ్స్? సహా 17 మ్యాచ్?లు మిగిలి ఉన్నాయి. అయితే ఈ మ్యాచ్?లను సింపుల్?గానే నిర్వహించాలని టీమ్ఇండియా మాజీ క్రికెటర్ సునీల్ గావస్కర్ బీసీసీకి సూచించాడు. గ్రౌండ్?లో చీర్ లీడర్స్, డీజే హడావుడి లేకుండా టోర్నీ జరపాలని బోర్డుకు చెప్పాడట. గతనెల కశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో కుటుంబాల గౌరవార్థం ఈ నిర్ణయం తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే గావస్కర్ ప్రస్తావించిన అంశాన్ని బీసీసీఐ కూడా పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. అందుకు సమ్మతిస్తూ హంగు, ఆర్భాటాలు లేకుండా మిగతా మ్యాచ్‌లు నిర్వహించేందుకు బీసీసీఐ ప్లాన్? చేస్తున్నట్లు తెలుస్తోంది.కాగా, పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో మే 08న టోర్నీ తాత్కాలిక వాయిదా పడింది.

## రాజ్‌తో సమంత..సతీమణి శ్యామాలి పోస్ట్ వైరల్

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత వ్యాక్తిగత జీవితం గురించి రోజుకో వార్త వైరల్ అవుతూనే ఉంటోంది. ఎంతో ప్రేమించిన అక్కినేని నాగచైతన్యతో విడాకుల తర్వాత సింగిల్‌గా ఉంటుంది సమంత. నాగచైతన్య రెండో పెళ్లి చేసుకోని హ్యాపి లైఫ్ లీడ్ చేస్తున్నప్పటికి సమంత కూడా రెండో పెళ్లి చేసుకుంటే బాగుంటుందని అభిమానులు, సినీ ప్రియులు కోరుకుంటు-న్నారు. అయితే కొద్ది రోజులుగా దర్శకుడు రాజ్ నిడిమోదుతో తరచు కనిపిస్తోంది సామ్.. ఎక్కడికి వెళ్లిన సమంత పక్కన రాజ్ ఉంటున్నాడు. దీంతో ఆమె వైవాహిక జీవితం పై నెట్టింట రూమర్స్ గట్టిగానే ప్రచారం అవుతున్నాయి. అయితే రాజ్ నిడిమోరుకు ఇప్పటికే పెళ్లి అయ్యింది. ఇలాంటి టైం లో తాజాగా సమంత తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ షేర్ చేసింది. ఇందులో రాజ్‌పై సమంత వాలినట్టుగా కనిపిస్తుంది. దీంతో ఈ వార్తలు మరింత పుంజుకున్నాయి. వారి బాండింగ్ రోజు రోజుకి బలపడుతుందిగా అని కొందరు కామెంట్ చేస్తున్నారు. ఈ ఫోటో సోషల్ మీడియాలో బాగా వైరల్ అయింది. అయితే తాజాగా రాజ్ సతీమణి శ్యామాలి తాజాగా ఎక్స్ వేదికగా ఒక సందేశాత్మక పోస్ట్ పెట్టింది.. 'నా గురించి ఆలోచించి, విని, మాట్లాడేవారితోపాటు నన్ను కలిసి, నాతో మాట్లాడి నా గురించి రాసే వారందరికి ప్రేమ, ఆశీస్సులు పంపుతున్నా' అనే పోస్ట్ ను ఆమె షేర్ చేశారు. ప్రస్తుతం ఇది నెట్టింట వైరల్ గా మారింది. కొంతకాలంగా ఎలాంటి పోస్ట్ షేర్ చేయని ఆమె ఉన్నట్టుండి ఇలాంటి సందేశం ఎందుకు షేర్ చేశారా? అని, ఆమె కచ్చితంగా సమంతని ఉద్దేశించే మాట్లాడుతూంది అని కామెంట్ లు విపడుతున్నాయి.



# క్రీడోదయం

## యువ ఆటగాడికి స్థానం కోసమే కోహ్లీ రిటైర్మెంట్!!

దిగ్గజ క్రికెటర్లు విరాట కోహ్లీ, రోహిత్ శర్మ రిటైర్మెంట్ ప్రకటించడం వెనకాల చాలా పెద్ద కథే నడిచిందని తాజాగా కొన్ని కథనాలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా కోహ్లీ సడెన్ రిటైర్మెంట్ నిర్ణయం వెనకాల ఒక ఉద్దేశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే సీనియర్ ఆటగాళ్లు రిటైర్మెంట్ కు దగ్గర పడిన స్థితిలో జట్టు సంధి కాలంలో కెప్టెన్ గా ఉండాలని కోహ్లీ భావించాడని తెలుస్తోంది. అందుకే ఇంగ్లాండ్ పర్యటనకు తనను సారథిగా ఎంపిక చేయాలని బోర్డును కోరాడని సమాచారం. అయితే ఈ నిర్ణయాన్ని బోర్డు సున్నితంగా తిరస్కరించి, యువ ఆటగాడికి ఇవ్వనున్నామని చెప్పడంతో కోహ్లీ ఇలా సడెన్ గా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు గత రెండేళ్లుగా ఫామ్ లేమితో సతమతమవుతున్న కోహ్లీ.. తన వీడ్కోలు సిరీస్ లాగా ఇంగ్లాండ్ సిరీస్ ఆడాలని, అందులో సత్తా చాటి, తనకెంతో ఇష్టమైన రెడ్ బాల్ ఫార్మాట్ కు టాటా చెప్పాలని భావించినట్లు తెలుస్తోంది. బీసీసీఐ నిర్ణయంతో అసంతృప్తికి లోనయిన కోహ్లీ.. తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని మాజీ హెడ్ కోచ్ రవి శాస్త్రితో పంచుకున్నాడని సమచారం. అలాగే తన డియరెస్ట్ ఫ్రెండ్ తోపాటు బోర్డులోనే చాలా ఇన్ఫ్లుయెన్స్ ఉన్న రాజీవ్ శుక్లాతో పలు దఫాలుగా ఈ నిర్ణయంపై చర్చలు జరిగాయని తెలుస్తోంది. అయితే ఇవేమీ కోహ్లీ రిటైర్మెంట్ నిర్ణయాన్ని మార్చలేక పోయాయని, దీంతో ఆటకు అల్విదా పలికినట్లు సమాచారం. అలాగే నిర్ణయాన్ని ప్రకటించేముందు చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ తోనూ రెండుసార్లు మాట్లాడాడని, ఐపీఎల్ కు స్మాల్ బ్రేక్ రావడంతో, ఈ చర్చలు ముమ్మరంగా సాగినట్లు తెలుస్తోంది.గతంలో ఉన్నట్లుగా డ్రెస్సింగ్ రూం.. ప్రస్తుతం లేదని, తనకు ఫ్రీ హ్యాండ్ ఇవ్వడం లేదని కోహ్లీ కంప్లయింట్ చేసినట్లు తెలుస్తోంది. అలాగే మునుపటిలాగా సీనియర్లకు ఉన్న సౌకర్యాలు కరువైనట్లు తెలుస్తోంది. ఈ విషయమై బోర్డు పెద్దలతో మాట్లాడినా పెద్దగా ఫలితం లేదని సమాచారం. నిజానికి ఇంగ్లాండ్ టూర్ తర్వాత రోహిత్, కోహ్లీ రెడ్ బాల్ కు దూరమవ్వాలని భావించారని, అయితే పరిస్థితులు అనుకూలించక అంతకుముందు గానే అల్విదా చెప్పినట్లు తెలుస్తోంది. ఇక రెడ్ బాల్ క్రికెట్లో పది వేల పరుగులను సాధించాలని కోహ్లీ ఎన్నోసార్లు చెప్పాడు. అయితే ఆ కోరిక తీరకుండానే తను టెస్టు ఫార్మాట్ కు వీడ్కోలు పలికాడు. అలాగే కేవలం వన్డేలకే పరిమితమవడంతో మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ నెలకొల్పిన అంతర్ జాతీయ వంద సెంచరీల రికార్డును కూడా విరాట్ కోహ్లీ చేరే అవకాశం లేదని తెలుస్తోంది.

## 10వ తరగతి పరీక్షల్లో ఫెయిలైన వైభవ్ సూర్యవంశీ?

యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి వార్తల్లోకెక్కాడు. ఇటీవల వైభవ్ ఐపీఎల్?లో అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డ్ కొట్టాడు. ఆ తర్వాత కెరీర్?లో ఆడిన మూడో మ్యాచ్?లోనే విధ్వంసం సృష్టించాడు. కేవలం 35 బంతుల్లోనే సెంచరీ బాది యావత్ క్రికెట్ ప్రపంచం దృష్టిని తన వైపునకు తిప్పుకున్నాడు. ఇవన్నీ అటుంచితే తాజాగా మరోసారి వైభవ్ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్నాడు. అతడు 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయ్యాడంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్?ఈ) ఇటీవల 10వ తరగతి పరీక్ష ఫలితాలు వెల్లడించింది. ఈ ఫలితాల్లో ఐపీఎల్ సంచలనం వైభవ్ ఫెయిల్ అయ్యాడంటూ సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది. అతడి పరీక్షా పేపర్లను బీసీసీఐ డీఆర్ఎస్ పద్ధతిలో రివ్యూ చేయాలంటూ ఓ పోస్ట్ వైరల్ అవుతోంది. అయితే అది 'సెటైరికల్ పోస్ట్'. వైభవ్ 10వ తరగతి ఫెయిల్ అయ్యాడంటూ వస్తున్న వార్తల్లో ఏ మాత్రం నిజం లేదు.'ఫెయిల్ అయ్యాడనే దాంట్లో నిజం లేదు. మరి పాసయ్యాడా?' అంటూ ఫ్యాన్స్ గూగుల్?లో తెగ వెతికేస్తున్నారు. అయితే వైభవ్ పాస్ కూడా కాలేదు. అదేంటి అనుకుంటున్నారా? అసలు పరీక్ష రాస్తేనే కదా, ఫెయిల్ లేదా పాస్ అయ్యేది. వాస్తవానికి వైభవ్ ఈ ఏడాది ఎలాంటి %జదీూజు 10ష్ట్ర% పరీక్షలు రాయలేదు. సోషల్ మీడియా పోస్టులన్నీ ఉత్తుత్తి ప్రచారమే!అయితే వైభవ్ ఐపీఎల్? కారణంగానే పది పరీక్షలు రాయలేదని కథనాలు వస్తున్నాయి. అవి కూడా రూమర్సే. ఎందుకంటే వైభవ్ ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నట్లు తెలుస్తోంది. ఈ లెక్కన మనోడు 10వ పరీక్షలకు ఇంకో ఏడాది సమయం ఉందన్న మాట!ఇక వైభవ్ క్రికెట్ కెరీర్ విషయానికొస్తే, గతనెల లఖ్?నవూ మ్యాచ్?తో ఐపీఎల్ అరంగేట్రం చేశాడు. ఈ సీజన్?లో 5 మ్యాచ్?ల్లో వైభవ్ 155 పరుగులు చేశాడు. ఇందులో గుజరాత్?పై 35 బంతుల్లో సెంచరీ బాది, ఐపీఎల్?లో అత్యంత వేగంగా శతరం నమోదు చేసిన భారత బ్యాటర్?గా నిలిచాడు. ఇక గతేడాది జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ ఫ్రాంచైజీ అతడిని రూ. 1.10 కోట్లకు దక్కించుకుంది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609